TIMES OF VARTHA (10-07-2025)_times of varha main (13-2).qxd 7/10/2025 6:21 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంఖాల దాసు

తెలంగాణ గురువారం, 10 - జూలై - 2025 సంపుటి : 16 సంచిక : 347 పేజీలు 08 వెల : 6/-




## ప్రజాభవన్ సాక్షిగా

# రేవంత్ తప్పుడు ప్రచారం

- ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుపై అభ్యంతరాలున్నది వాస్తవం కాదా?
- బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాణహిత ప్రాజెక్టును పక్కనపెట్టిందనడం అబద్ధం
- తెలంగాణ ద్రోహులంతా ప్రజా భవన్‌లో చేరి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు
- అసెంబ్లీలో ప్రివిలేజ్ మోషన్ ఇస్తాం:హరీశ్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ప్రజాభవన్ సాక్షిగా సీఎం రేవంత్‌రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ప్రతిపక్ష పార్టీపై నిందారోపణలు చేసేందుకు నీచమైన స్థాయికి దిగజారడాన్ని చూసి తెలంగాణ సమాజం అసహ్యించుకొంటోందని పేర్కొన్నారు. తెలంగాణవాదులు బయట ఉంటే, తెలంగాణ ద్రోహులంతా ప్రజా భవన్‌లో చేరి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఓ ప్రకటనలో ఆరోపించారు. పంపులు ఆన్ చేసి రైతాంగానికి నీళ్లు సరఫరా చేయాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తే.. అది పక్కనబెట్టి సీఎం రేవంత్, నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పనికిరాని పీపీటీలతో అబద్ధాలు చెప్పే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును పక్కనపెట్టి రంగారెడ్డి, నల్గొండ ప్రాంతాలను విస్మరించామని ప్రజలను సీఎం తప్పుదోవ పట్టించకుండా వాస్తమేంటో తెలుసుకోవాలన్నారు. ఏ సమస్య లేకున్నా బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాణ హిత-చేవెళ్ల ప్రాజెక్టును పక్కనపెట్టిందనడం పచ్చి అబద్ధమని పేర్కొన్నారు. తుమ్మిడిహెట్టి దగ్గర 152 మీటర్ల ఎత్తులో ప్రాజెక్టు చేప ట్టేందుకు మహారాష్ట్ర ఒప్పుకోకున్నా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కాలువలు తవ్వి, మొబిలైజేషన్ అడ్వాన్సులను కాంట్రాక్టర్లకు కట్టబెట్టిందని, ప్రాణహిత డిజైన్‌తో 3 వేల ఎకరాలకు పైగా ముంపు ఉంటుందని మహా రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది నిజం కాదా? అని ప్రశ్నించారు. కేంద్ర జలసంఘం నీటి లభ్యత లేదని చెప్పిం దని, చాప్రాల్ వన్యప్రాణి అభయారణ్యంతో తుమ్మిడి హెట్టి ప్రాజెక్టుకు సమస్య ఉండటం వాస్తవం కాదా? అని నిలదీశారు. '2007లో మొదలు పెట్టిన ప్రాజెక్టును 2014 వరకు ఎందుకు పూర్తిచేయలేదు. కనీసం అనుమతు లు ఎందుకు సాధించలేదు. కేంద్రంలో, మహారాష్ట్ర, ఏపీలో కాంగ్రెస్ అధికారంలో ఉండి చేతులు ముడుచుకొని ఎందుకు కూర్చున్నారో సమాధానం ఇవ్వాలి' అని అన్నారు. కమీషన్ల కోసం అంచనాలు పెంచామంటున్న ఉత్తమ్.. ఏ కమీషన్లు దండుకునేందుకు ఈ ప్రాజెక్టు వ్యయం 17 వేల కోట్ల నుంచి రూ. 40 వేల కోట్లకు అంచనాలు పెంచారు? ఎవరి జేబుల్లోకి అవి వెళ్లాయో వివరించాలన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్, నారాయణపేట్, నల్గొండ, రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లోని 70 మండలాలు, 1,226 గ్రామాల్లోని 12.30 లక్షల ఆయకట్టుకు నీళ్లిచ్చే విషయాన్ని దాచిపెట్టే కుట్ర జరుగుతోందన్నారు. బీఆర్ఎస్ తొమ్మిదిన్నరేండ్లలో 48.74 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 50 లక్షల ఎకరాలకు కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్లిచ్చిందని పచ్చి అబద్ధాలు చెబుతున్న రేవంత్‌రెడ్డి దమ్ముంటే ఆధారాలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. 50 ఏళ్లు తెలంగాణ నీటి హక్కులను కాలరాసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, కృష్ణా నీళ్లను పోతిరెడ్డి ద్వారా రాయలసీమకు తరలిస్తుంటే హారతులు

మిగతా 8లో..

# ఫామ్‌హౌస్‌కే వస్తా

- ప్రాజెక్టులపై ఎర్రవల్లిలోనే చర్చిద్దాం అక్కడే మాక్ అసెంబ్లీ నిర్వహిద్దాం
- మంత్రులందరినీ పంపిస్తా కాదు.. కూడదంటే నేను కూడా వస్తా నాకేమీ భేషజాలు లేవు..
- కెసిఆర్ నాకంటే సీనియర్ ఆయన ఆరోగ్యంగా ఉండాలి.. ప్రజలకు ఉపయోగపడాలి
- అసెంబ్లీలో చర్చకు వస్తానన్నా సిద్ధమే సభను హుందాగా నడుపుతానని హామీ
- ఎవరి గౌరవానికీ భంగం కలిగించం
- తేదీ,సమయం కెసిఆర్ నిర్ణయించి చెప్పాలి
- నదీజలాల్లో రాష్ట్ర హక్కులను వదులుకోం
- నల్లగొండ, రంగారెడ్డికి గోదావరి జలాలు తరలిస్తే ఎపి సిఎంకు అభ్యంతరమేమిటి?
- మిగులు జలాలే వాడుకుంటామని చంద్రబాబు అంటున్నారు మా వాటా మేము వాడుకున్న తరువాతే మిగులు జలాల వాటా తేలేది
- దేవుడు దిగివచ్చినా.. నిటారుగా నిలబడి తెలంగాణ ప్రయోజనాల పరిరక్షణకు పోరాడుతాం
- కృష్ణా నదీ జలాల ప్రజెంటేషన్‌లో సిఎం



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కృష్ణా,గోదావరి నదీ జలాలవినియో గం, తెలంగాణ హక్కులపై కూలంకషంగా అసెంబ్లీ వేదికగా చర్చించేందుకు ప్రతిపక్ష నాయకుడు కెసిఆర్‌కు అభ్యంతరం ఏదైనా ఉంటే ఆయన ఉండే ఎర్రవల్లి ఫామ్ హౌజ్ వద్దకు వెళ్లి చర్చించేందుకు త నకు ఎలాంటి అభ్యంతరం లేదని ముఖమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తాజాగా సవాల్ విసిరారు. బుధవారం జ్యోతిరావు పూలే ప్రజా భవన్‌లో కృష్ణా నదీ జలాల పవర్ పాయింట్ ప్ర జెంటేషన్ లో సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్షనేత హొదా లో కెసిఆర్ అసెంబ్లీ స్పీకర్ కు లేఖరాస్తే శాసనసభ సమావేశాలు ఎప్పుడైనా ఏర్పాటుచేసి చ ర్చించేందుకు సిద్ధంగా ఉన్నమని స్పష్టం చేశారు. సుధీర్ఘంగా నల భై ఏళ్ల రాజకీ య అనుభవం కలిగిన కెసిఆర్ అనుభవాన్ని పరిగణనలోకి తీసుకుంటాం, ఆయనసూచనలు తెలంగాణకు ప్రయోజనం చేకూరుతాయంటే వాటిని స్వీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సి ద్ధంగా ఉందన్నారు. నీటిపారుదల హితవుపలికారు. "పదేండ్లు అధికారంలో కెసిఆర్ ఉన్నారు, ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించాలి, తేదీని ఖరారు చేయండి, మీ ఆరోగ్యం సహకరించకుంటే ఎర్రవల్లిలో చర్చపెట్టండి, మా మంత్రులను, అధికారుల ను పంపిస్తా, అదీ కూడా కాదు కూడదు అంటే ముఖ్యమంత్రిగా నేనే వస్తా" నని రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఉమ్మడి రాష్ట్రంలో మొదలు పెట్టిన ప్రాజెక్టుల్లో ఏ ఒక్క ప్రాజెక్టునైనా పూర్తి చేశారా ? కెసిఆర్ సమాధానం చెప్పాలని సిఎం డిమాండ్ చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో అన్యాయం జరిగిందన్న కెసిఆర్, తెలంగాణ ఏర్పడిన తర్వాత తన పాలనలో పెండింగ్ ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్న పదేళ్లలో ఏ ఒక్క పెండింగ్ ప్రాజెక్టును పూర్తి చేయకపోవడం వల్లే రాష్ట్రానికి రావాల్సిన హక్కులు రాకపోగా, ద్రోహం చేశారని సిఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. కృష్ణా నదీ జలాల్లో ఉమ్మడి రాష్ట్రంలో పాలకులు చేసిన అన్యాయం కంటే పదేండ్ల కెసిఆర్ పాలనలో వెయ్యి రేట్లు తెలంగాణకు నష్టం జరిగిందని

మిగతా 8లో..

## తెలంగాణకు తగినంత యూరియా అందిస్తాం

### సీఎం రేవంత్ విజ్ఞప్తికి కేంద్రమంత్రి నడ్డా స్పందన



**న్యూఢిల్లీ :** తెలంగాణకు ఎరువుల కొరత లేకుండా సహకరిస్తామని కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జేపీ నడ్డా తెలిపారు. మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో నడ్డాను కలిసి తెలంగాణకు కేటాయించిన ఎరువులను సకాలంలో సరఫరా చేయాలని కోరిన సంగతి తెలిసిందే. ఏప్రిల్-జూన్ మధ్య 5 లక్షల టన్నుల సరఫరా చేయాల్సి ఉండగా 3.07 లక్షల టన్నులు మాత్రమే సరఫరా చేశారని సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో బుధవారం నడ్డా స్పందిస్తూ రాష్ట్ర రైతుల నిజమైన డిమాండ్‌ను తీర్చడానికి తెలంగాణకు మద్దతుగా నిలుస్తామని ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణలో మోతాదుకు మించి యూరియాను వినియోగిస్తున్నారని, తగ్గించుకోవాలని సూచించారు. అధిక యూరియా వినియోగంతో భూముల సారం దెబ్బతినే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. 2023-24 రబీతో పోలిస్తే 2024-25లో రబీకి దాదాపు 21 శాతం అదనంగా యూరియా అమ్మకాలు జరిగాయని తెలిపారు. 2024-25 ఖరీఫ్‌తో పోలిస్తే 2025-26 ఖరీఫ్‌లో ఇప్పటి వరకు 12.4 శాతం అదనపు వినియోగం జరిగిందని పేర్కొన్నారు. సేంద్రియ-సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ఉద్దేశించిన 'పీఎం ప్రణామ్' పథకం గురించి తమ శాఖ కార్యదర్శి రజత్‌కుమార్.. ముఖ్యమంత్రి బృందానికి వివరించారని తెలిపారు. వ్యవసాయేతర అవసరాలకు

# కల్తీకల్లు ఘటనలో ఐదుగురు మృతి

- నిమ్స్‌లో చికిత్స పొందుతున్న 23 మంది
- పోలీసుల అదుపులో ఐదుగురు
- కల్లు కాంపౌండ్లు సీజ్.. ల్యాబ్స్‌కు శాంపిల్స్ : బాధితులకు మంత్రి జూపల్లి పరామర్శ
- రూ.కోటి పరిహారమివ్వాలి : ఎంపీ ఈటల రాజేందర్




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కూకట్‌పల్లి ఏరియాలో జరిగిన కల్తీ కల్లు ఘటన కలకలం రేపుతోంది. కల్లు కాంపౌండ్‌లో కల్తీ కల్లు తాగి ఈ మూడు రోజుల్లో ఐదుగురు మృతి చెందారు.. మరికొందరి పరిస్థితి విషమంగా ఉంది. మృతులు సీతారామ్, చాకలి బొజ్జయ్య, నారాయణమ్మ, స్వరూప, మరో వ్యక్తిగా గుర్తించారు. 23 మందికి పంజాగుట్ట నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. వీరిలో 15 మంది మంగళవారం రాగా.. బుధవారం గాంధీ ఆస్పత్రి నుంచి ఇద్దరు, కూకట్‌పల్లి నుంచి మరో ఆరుగురు నిమ్స్ ఆస్పత్రిలో చేరారు. పరిస్థితి విషమంగా ఉన్న వారిని మినహాయిస్తే మిగతా వారంతా కోలుకుంటున్నారు. హెమోడైనమిక్‌గా స్థిరంగా ఉన్నారు. నిమ్స్ ఆస్పత్రిలోని మల్టీ డిసిప్లీనరీ నిపుణుల బృందం రోగుల పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నట్టు జనరల్ మెడిసిన్ హెడ్ ప్రొఫెసర్ డాక్టర్ ఎంవీఎస్ సుబ్బలక్ష్మి తెలిపారు. ఇదిలా ఉంటే.. కల్తీ కల్లు ఘటనలో ఇద్దరిని ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు. కల్లు కాంపౌండ్‌లను సీజ్ చేశారు. కల్లు శాంపిల్స్‌ను ల్యాబ్‌కు పంపించి పరీక్షలు చేస్తున్నారు. కూకట్‌పల్లిలోని ఉషా ముళ్లపూడి రోడ్డులోని కల్లు కాంపౌండ్, కేపీహెచ్‌బీలోని హైదర్‌నగర్, ఎల్లమ్మబండ ప్రాంతంలోని కల్లు కాంపౌండ్‌లో ఆదివారం సాయంత్రం

మిగతా 8లో..

# గుజరాత్‌లో కూలిన వంతెన.. 10మంది మృతి

### విచారణకు సీఎం ఆదేశం



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

వదోదరా: గుజరాత్‌లోని వదోదరలో బుధవారం తెల్లవారుజామున వంతెన కూలిన ప్రమాదంలో 10 మంది మృతి చెందారు. మరో ఆరుగురిని కాపాడారు. ఈ విషయాన్ని గుజరాత్ హౌంమంత్రి సంఘ్వీ వెల్లడించారు. పద్రా వద్ద మహిసాగర్ నదిపై ఉన్న గంభీర వంతెన కూలటంతో నాలుగు వాహనాలు నదిలో పడ్డాయి. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సహా వివిధ శాఖల సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. గల్లంతైన మరికొందరి కోసం గాలింపు చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. వదోదర-ఆనంద్ పట్టణాలను కలిపే గంభీర వంతెన కూలటంతో ఆ రెండు పట్టణాల మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గుజరాత్ నుంచి సౌరాష్ట్రకు వెళ్లే వాహనాలకు ఈ వంతెన ప్రధాన మార్గంగా ఉంది. సరైన మరమ్మతులు లేకపోవడం వల్లే వంతెన కూలినట్టు అధికారులు ప్రాథమిక అంచనాకు వచ్చారు.

సహాయక చర్యలు : బుధవారం తెల్లవారుజామున వంతెన కూలిన సమాచారాన్ని స్థానికులు అగ్నిమాపక దళం, రెస్క్యూ బందానికి అందించారు. అగ్నిమాపక శాఖ, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు వెంటనే రంగంలోకి దిగాయి. ముగ్గురిని నది నుంచి సజీవంగా బయటకు తీశారు. ఇప్పటి వరకు ఆరు మృత దేహాలను గుర్తించగా, మరికొందరు నదీ గర్భంలో చిక్కుకుపోయినట్టు అనుమానిస్తున్నారు. సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయి. ప్రమాదం జరిగిన సమయంలో అనేక వాహనాలు వంతెన మీదుగా వెళుతున్నాయని స్థానికులు చెప్పారు. వదోదర, ఆనంద్ జిల్లాల అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు.

TIMES OF VARTHA (10-07-2025)_times of varha main (13-2).qxd 7/10/2025 6:21 AM Page 2



## మొక్కలు నాటిన సొసైటీ చైర్మన్



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.

మాక్లూర్ కేంద్రంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో వనమ హోత్సవంలో భాగంగా, బుధవారం ప్రాథమిక వ్యవసాయ సాహాకార సంఘం అధ్యక్షులు బోరోళ్ల అశోక్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్ఠాపంగా చేపట్టిన వానమహోత్సవం లో భాగంగా ప్రతి ఒక్కరు రెండు ముక్కలు నాటి, సంరక్షించాలి అన్నారు. అప్పుడే జీవకోటికి ఆక్సిజన్ లభిస్తుంది అని తెలియ జేశారు. ఇట్టి కార్యక్రమంలో ఈయనతో పాటు మార్కెటింగ్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, మాక్లూర్ మాజీ సర్పంచ్ అన్నబోయిని సర్పంచ్ రాజేందర్, సొసైటీ వైస్ చైర్మన్ శేఖర్, సొసైటీ డైరెక్టర్లు, గ్రామ పంచాయతీ సెక్రెటరీ రాకేష్,సొసైటీ సిబ్బంది ఉన్నారు.

## పీఆర్సీని తక్షణమే అమలు చేయాలి:తపస్



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

రాష్ట్ర ప్రభుత్వం పీఆర్సీని వెంటనే అమలు చేయాలని టీపీయూఎస్(తపస్) నాయకులు కర్నె శంకర్ కోరారు.బుధవారం బోధన్ మండలంలోని పాఠశాలలకు వెళ్లి తపస్ సంఘం సభ్యత్వ నమోదు నిర్వహించారు.2023 నుంచి రావాల్సిన పీఆర్సీని వెంటనే కమిషన్ నివేదిక అమలు చేయాలని డిమాండ్ చేశారు. రెసిడెన్షియల్ ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా జీతం చెల్లించాలని కోరారు. కేజీబీవీ ఉపాధ్యాయినులకు సమ్మె కాలానికి జీతం చెల్లించాలని, మినిమం టైం స్కేల్ వర్తింపజేయాలని కోరారు. జేఏసీలో ఉపాధ్యాయ సంఘాలతో చర్చించిన మేరకు ప్రభుత్వం వెంటనే హెల్త్ కార్డులు కేంద్ర ప్రభుత్వం మాదిరిగా అమలు చేయాలని కోరారు.ఈ కార్య క్రమంలో మండల అధ్యక్షులు సుంకినికర్ సంజీవ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల నగేష్, కార్యకర్తలు లోగం శంకర్, బొనిగె జగదీష్,నార్ల గంగా కిషోర్ పాల్గొన్నారు.

## గ్రామాలలో మహిళ శక్తి సంబరాలు



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ మండలం భవాని పేట్,మీనార్పల్లి,సంఘం గ్రామాలలో ఇందిరా శక్తి సంబరాలను బుధవారం నిర్వహించారు.గ్రామ సమాఖ్య ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వ హించారు. స్వయం సహాయక సంఘాల మహిళలు తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసు కునేలా అవగాహన కలిపించారు.నూతన స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేయ డానికి అవ కాశాలను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో భవానిపేట గ్రామ సమాఖ్య అధ్యక్షు రాలు జ్యోతి, ఉపాధ్యక్షురాలు అరుణ,వెంకట్ లక్ష్మి, స్వప్న,సి సి సాయికుమార్,సి ఏ కరుణ పాల్గొన్నారు.

## ఎబివిపి 77వ ఆవిర్భావ వేడుకలు




టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 77వ ఆవిర్భావ వేడుకలు, జాతీయ విద్యార్థి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. పట్టణ అధ్యక్షులు అడ్లూరి శ్రీరామ్ భారతమాత, స్వామి వివేకానంద చిత్ర పటానికి పూలమాలలు వేసి ఏబీవీపీ జెండా ఆవిష్కరించారు.అనంతరం అయన మాట్లాడుతూ.. 1949 లో కొద్దిమంది మేధావులచే ప్రారంభించిన సంస్థ నేడు 60 లక్షలకు పైగా సభ్యత్వంతో దేశంలోనే అతి పెద్ద విద్యార్థి పరిషత్ గా సేవలు అందిస్తూ విద్యార్థులకు అండగా నిలుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నగర కార్యదర్శి కునాల్ ,నగర ఉపాధ్యకుడు సంజయ్,వానవాసి కన్వీనర్ లక్ష్మణ్ చౌహన్,నగర హాస్టల్ ఇంచార్జి వెంకట్ రెడ్డి,కార్యకర్తలు వెంకట్, రవితేజ,విద్యార్థులు పాల్గొన్నారు.

## పేకాట ఆడుతున్న 9 మందికి జైలు శిక్ష...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ లో పేకాట ఆడుతున్న 9 మందికి జైలు శిక్ష విధించినట్లు బోధన్ పట్టణ సీఐ వెంకట నారాయణ తెలిపారు.బుధవారం పేకాట ఆడుతున్న వారిని పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ శేష తల్ప సాయి ముందు హాజరుపరిచారు.9 మందికి ఒక్కొక్కరికి రెండు వేల రూపాయల జరిమానా తో పాటు ఒకరోజు జైలు శిక్ష విధిస్తూ తీర్పువెల్లడించారని సీఐ తెలిపారు.

# “సార్వత్రిక సమ్మె జయప్రదం”

**కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలి**

**కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలి**

**మోడీ ప్రభుత్వానికి కార్మిక సంఘాల జేఏసీ డిమాండ్**

**సార్వత్రిక సమ్మె సందర్భంగా భారీ ర్యాలీ సభ**

**నిర్వహించిన కార్మిక సంఘాలు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం కార్మిక సంఘాల జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ ఆడిటోరియం వద్ద సభ జరిపి ధర్నా చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సభకు ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి అనిల్, సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్, టియుసిఐ జిల్లా అధ్యక్షుడు ఎం. నరేందర్, ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షుడు మల్లికార్జున్ అధ్యక్షత వహించారు. ఈ సార్వత్రిక సమ్మెకు వక్తలుగా వచ్చిన ఏఐటీయూసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఓమయ్య, సిఐటియు రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగూరు రాములు, టీయుసీఐ జిల్లా ప్రధానకార్యదర్శి ఎం. సుధాకర్, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు జి. భూమయ్య మాట్లాడుతూ.. ఈ సార్వత్రిక సమ్మెలో దేశవ్యాప్తంగా 40 కోట్ల మందికి పైగా కార్మికులు పాల్గొని జయప్రదం చేశారన్నారు. ఈ సమ్మె విజయం మోడీ ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక చేసిందన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు అప్పగిస్తున్నదని ఆరోపించారు. అదానీ, అంబానీ, టాటాలకు ఏజెంట్ గా వ్యవహరిస్తుందని, కేంద్ర ప్రభుత్వ విధానాలన్నీ కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేసేలా కొనసాగుతున్నాయన్నారు. ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరించి నిరుద్యోగం పెంచుతుందన్నారు. ప్రజల్లో మత విద్వేషాలను రెచ్చగొట్టి, ఓట్లు సీట్లు దండు కుంటున్నదన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు పెంచుతూ ప్రజలను దోచుకుంటున్నదన్నారు. ప్రశ్నించిన వారిపై దేశద్రోహులని ముద్రవేస్తూ, ప్రజాస్వామ్యవాదులను నిర్బంధిస్తున్నదన్నారు. గత 70 ఏళ్ల కాలంలో మోడీ ప్రభుత్వ విధానాలు గత ప్రభుత్వాల కంటే అత్యంత ప్రజా వ్యతిరేకంగా కొనసాగుతున్నాయన్నారు. అందులో భాగంగానే కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నదన్నారు. కార్మిక హక్కులను కాలరాసే 4 లేబర్ కోడ్ లను, పని గంటల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.కార్మికులకు కనీస వేతనాలు 26వేలు, కనీస పెన్షన్ 9వేలు అమలు చేయాలన్నారు. సంఘటిత, అసంఘటిత కార్మికులకు ఉద్యోగ, సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు, సుప్రీంకోర్టు తీర్పు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కార్మికులను ఐక్యం చేసి, ఐక్య ఉద్యమాన్ని బలోపేతం చేస్తామన్నారు. సార్వత్రిక సమ్మెను జయప్రదం చేసిన కార్మికులకు విప్లవజేజేలు తెలియజేశారు. ఈ సమ్మెకు సీపీఐ జిల్లా కార్యదర్శి పి. సుధాకర్, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పెద్ద వెంకట్రాములు, సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ, సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్య క్రమంలో కార్మిక సంఘాల జేఏసీ నాయకులు ఎం. వెంకన్న, రాజేశ్వర్, కిషన్, కిరణ్, రవి, శివకుమార్, స్వర్ణ, రేణుక, రాములు, దేవేందర్, సంధ్యారాణి, కవిత, లక్ష్మణ్, శ్రీనివాస్, రమేష్, మోహన్, సుకన్య, వాణి, స్వరూప, అక్షయ్, పరశు రాం, గోవర్ధన్, వసంత, సుకన్య, సాయిలు, పాల్గొన్నారు.

## కార్మిక చట్టాలను సవరించడం మానుకోవాలి

- **కార్మిక వ్యతిరేక విధానాలకు బీజేపీ స్వస్తి చెప్పాలి**
- **భారత్ బంద్ కు మద్దతు ప్రకటించిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



కార్మిక చట్టాలను సవరించడాన్ని కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని, కార్మిక వ్యతిరేక విధానాలకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం స్వస్తి చెప్పాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ 10 కేంద్ర కార్మిక సంఘాలు నిర్వహించిన భారత్ బంద్ కు మద్దతు ప్రకటించారు. బీఆర్ఎస్ పార్టీ కూడా భారత్ బంద్ కు మద్దతిచ్చినట్లు గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. 2014లో కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కార్మికుల హక్కులు హరిస్తోందని మండిపడ్డారు. ముఖ్యంగా కార్మికుల సామాజిక భద్రతను గాలికి వదిలేసిందని విమర్శించారు. కేవలం పెట్టుబడిదారులకు, పారిశ్రామికవేత్తలకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వత్తాసు పలుకుతోందని ఆరోపించారు. దురదృష్టవశాత్తు 2014 నుంచి కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం చాలా సార్లు సవరించి బ్యాక్ డోర్ విధానాలకు తెరలేపిందని ఎండగట్టారు. కార్మిక చట్టాలను సవరించిడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. పరిశ్రమల్లో ప్రమాదాలు జరిగినప్పుడు కార్మికులకు భద్రత లేకుండా పోతోందని, అందుకు ఇటీవల హైదరాబాద్ లో ఒక పరిశ్రమలో జరిగిన ప్రమాదమే ఒక ఉదాహరణ అని తెలిపారు.

## సంచార్ భవన్ ముందు బిఎస్ఎన్ఎల్ ఉద్యోగుల సమ్మె

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా గాంధీ చౌక్ లోని సంచార్ భవన్ ఎదుట సమ్మె చేపట్టారు. బిఎస్ఎన్ఎల్ లో నాణ్యమైన 4జి, 5జి సర్వీసులు వెంటనే ప్రారంభించాలని, మూడో వేతన సవరణ బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులకు వెంటనే చేయాలని, రిటైర్ ఉద్యోగులకు పెన్షన్ సవరణ చేయాలని, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కాంట్రాక్ట్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం కల్పించాలని, వారిని రెగ్యులరైజ్ చేయాలనే ప్రధాన డిమాండ్లతో బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు సమ్మెలో చేపట్టారు. ఈ సమ్మెకు ఆల్ ఇండియా బిఎస్ఎన్ఎల్ అండ్ డాట్ పెన్షనర్స్ అసోసియేషన్, తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ తమ సంపూర్ణ మద్దతు ప్రకటించి సమ్మె శిబిరంలో కూర్చున్నారు. ఈ సమ్మెకు బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు ఈవిల్ నారాయణ, సాయిలు నాయకత్వం వహించారు. సమ్మెను ఉద్దేశించి ఆలిండియా బిఎస్ఎన్ఎల్ అండ్ డాట్ పెన్షనర్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి వై. సాయన్న మాట్లాడుతూ ఉద్యోగులు పెన్షనర్లు కలిసి బిఎస్ఎన్ఎల్ సమస్యను రక్షించుకోవాలని కోరారు. అదేవిధంగా తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మదన్మోహన్ పెన్షనర్లపై కేంద్ర ప్రభుత్వ విధానాల గురించి మాట్లాడారు. ఈ సమావేశంలో డివిజనల్ అధ్యక్షుడు సిర్ప హనుమాన్లు, ఆర్మూర్ డివిజన్ అధ్యక్షుడు బాబా గౌడ్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు హమీదుద్దీన్, బిఎస్ఎన్ఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాకేష్, ఆర్ ఎం ఎస్ జిల్లా అధ్యక్షుడు ఎస్. కె. హుస్సేన్, లావు వీరయ్య, ఎం. ఎన్. వి. అనురాధ, సుమారు 125 మందికి పైగా ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు పాల్గొని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ ప్రజా రైతు వ్యతిరేక విధానాలను తూర్పారబట్టి సమ్మెను విజయవంతం చేశారు. అనంతరం గాంధీ చౌక్ లో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సమ్మెలో సిర్ప లింగం తన గానం ద్వారా సమ్మె ఆవశ్యకతని ప్రభుత్వ విధానాలను ఆలపించారు.

## లాభానా సమాజ్ సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే మదన్మోహన్ ముద్దు

- **మరో నంగర జాగో లాభానా**
- **లాభానా సమాజ్ ఉద్యమానికి శ్రీకారం**
- **సమస్యల పరిష్కారం కోసం ఢిల్లీ వరకు సాగనున్న పోరాటం**
- **లాభానా సమాజ్ అధ్యక్షులు తాన్ సింగ్ నాయక్..**

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి



“మరో నంగరా జాగో లబానా” అనే నినాదంతో, తెలంగాణలోని లబానా సమాజ్ తమ సమస్యల పరిష్కారం కోసం స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుపైనే ఆశలు పెట్టుకున్నారని లాభానా సమాజ్ అధ్యక్షులు తాన్ సింగ్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పిసిసి హోదాలో ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి ఎల్లారెడ్డి సభలో హామీ ఇవ్వడం ద్వారా అప్పుడు ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇంచార్జి మదన్మోహన్ ఉన్నారని ఆయన గుర్తు చేశారు. తమ ఎమ్మెల్యే నాయకత్వంలోనే ముఖ్యమంత్రి, ఇతర మంత్రులను కలుస్తామని, వేరే ఎవరినీ కలవబోమని వారు స్పష్టం చేశారు. లబానా ప్రజలకు పోడు భూముల ఇవ్వాలన్నరు. తమకు ప్రత్యేకంగా లబానా బోర్డు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.లబానా కాయితీ లంబాడా, మతురా లబానా వర్గాలకు ఎస్టీ రిజర్వేషన్ కల్పించాలని కోరుతున్నారు.లబానా సమాజ్ అధ్యక్షుడు తాన్ సింగ్ నాయక్ మాట్లాడుతూ, స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ద్వారానే తమ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని గట్టి నమ్మకంతో ఉన్నామని తెలిపారు. ఇన్చార్జి మంత్రి సీతక్క, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మదన్ మోహన్ రావు సమక్షంలో కలుస్తామని చెప్పారు. ఇటీవల ఢిల్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాల్మీకి బోయల ఎస్టీ రిజర్వేషన్ గురించి ప్రధానమంత్రిని కోరడం చూశామని, అది ఎమ్మెల్యే, మంత్రి జూపల్లి కృష్ణారావు ఒత్తిడి వల్లే జరిగిందని ఆయన గుర్తుచేశారు. అదేవిధంగా తమ ఎమ్మెల్యేల ద్వారా ఒత్తిడి తీసుకొచ్చి తమ సమస్యలను కూడా పరిష్కరించాలని కోరారు.ఉమ్మడి నిజామాబాద్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల్లో లబానా, కాయితీ, లంబాడీ, మతురా నివాసం ఉన్న ఎల్లారెడ్డి, జుక్కల్, బాన్సువాడ, నారాయణ్ఖేడ్, నిజామాబాద్ రూరల్, నిర్మల్, బోథ్, ఖానాపూర్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్ నియోజకవర్గాల ఎమ్మెల్యేలకు ఎన్నోసార్లు విన్నవించినా, వారు ముఖ్యమంత్రిని కలిసి తమ ఢిల్లీలో ప్రస్తావించలేదని తాన్ సింగ్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు ముఖ్యమంత్రిని కలిసి ఉంటే ఈ రోజు తమ సమస్యలు ఢిల్లీలో లేవనెత్తేవారని, తమకు అన్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు లబానా సమాజ్ ప్రతినిధులను త్వరలో ముఖ్య మంత్రికి కలిపిస్తానని హామీ ఇచ్చారని తాన్ సింగ్ నాయక్ తెలిపారు. ఈ వారంలో రాష్ట్ర మంత్రులను, ముఖ్యమంత్రిని ఎమ్మెల్యేలు కలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఒకవేళ ఈ వారంలో సమస్యలు పరిష్కారం కాకపోతే, ఢిల్లీలో పార్లమెంట్ సెషన్కు వెళ్లి, అధికారంలో ఉన్న ప్రభుత్వం, ప్రతిపక్షంలో ఉన్న ప్రభుత్వం ఎంపీలు, కేంద్ర మంత్రులను కలుస్తామని ఆయన తెలిపారు. దీని కోసం లబానా సమాజ్ అందరూ సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. “మరో నంగరా జాగో లబానా” అనే నినాదంతో పోరాటానికి సన్నద్ధం కావాలని కోరారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
10-07-2025


# కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టండి

**సిపిఐఎంఎల్ మాస్ లైన్ కామారెడ్డి జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ**

టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి / సదాశివనగర్




టి యు సి ఐ సెంటర్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ కామారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండ్ ఎదుట ధర్నా నిర్వహించి పాత బస్టాండ్ వరకి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టి యు సి ఐ జిల్లా కార్యదర్శి రమేష్ అధ్యక్షత వహించగా ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చినటువంటి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి పి. రామకృష్ణ మాట్లాడుతూ..నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చక కార్మిక రంగ వ్యతిరేకంగా నల్ల చట్టాలను తీసుకొచ్చి రైతులకు ఉరితాలుగా తయారవు తున్నటు వంటి పరిస్థితి నేడు ఉన్నది. అదేవిధంగా కార్మి కులకు చట్టాలను మారుస్తూ నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చి కార్మి కులను కట్టు బానిసలుగా చేస్తున్న ఈ స్థితిలో నేడు దేశ వ్యాప్తంగా సార్వత్రిక సమ్మె జరుగుతుంది. ఈ సమ్మెలో అసంఘ టిత రంగంలో పని చేస్తే హమాలీలు ఎక్కువ సంఖ్యలో పాల్గొని తమ నిరసన వ్యక్తం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఇప్పటికీ 10 గంటలు పని చేయాలని జీవో తీసుకురావడం అంటే కార్మికుల్ని బానిసలు చేయడం తప్ప మరొకటి కాదు చికాగో అమరవీరుల రక్తతర్పణ తోని సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాన్ని రద్దుచేస్తూ 10:00 పని చేయాలని జీవో తీసుకురావడానికి చాలా దుర్మార్గమైనది ఇప్పటికైనా కేంద్రంలో రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వాలు కార్మికుల స్థితిగతులు ఆలోచించి ఇచ్చినటువంటి జీవోను తక్షణమే రద్దు చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కార్పొరేట్ సంస్థలకు అనుగుణంగా వ్యవహరిస్తున్నారు. మోడీ విధానాలను దేశవ్యాప్తంగా కార్మిక వర్గం సమ్మెలో ఈరోజు పాల్గొన్నదని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఏ ప్రకాష్, జిల్లా సహాయ కార్యదర్శి అనిస్, పార్టీ నాయకులు పరమేష్, ఎస్. కిషోర్, బి. కిషోర్, లక్ష్మీ నారాయణ, లింబాద్రి పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు జి. సురేష్, జిల్లా నాయకులు సాయికుమార్, మరియు గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు

# జిల్లా స్థాయిలో చెస్ పోటీల్లో భరత్ రాజ్ కు ఫస్ట్ ప్రైజ్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జిల్లా ఉద్యోగులకు నిర్వహించిన జిల్లాస్థాయి చెస్ పోటీలలో నిజామాబాద్ గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల పరీక్షల నియంత్రణ అధికారి భరత్ రాజ్ జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతిని గెలుచుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామ్ మోహన్ రెడ్డి, మాట్లా డుతూ ఉద్యోగులను ఉత్తేజితం చేయడంలో ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని అన్నారు. విద్యార్థులకు క్రీడల పట్ల స్ఫూర్తిని కలిగించే విధంగా విజయం సాధించిన భరత్ రాజ్ కు అభినందనలు తెలిపి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్స్ పాల్ రంగరత్నం, పి.ఆర్.ఓ. దండుస్వామి,ఎన్.సి.సి. అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ రామస్వామి, ఏ.ఓ రామ్ కిషన్, సూపరింటెంట్ ఉదయ భాస్కర్, నాగరాజు,డిప్యూటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జా మినేషన్స్ వినయ్ కుమార్,జయప్రసాద్,అధ్యాపకులు,విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.

# రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకున్న రైతులకు మొఖా పంచనామా..

**తహసీల్దార్ రేణుక చౌహాన్**



టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి

గాంధారి మండలంలోని వంద్రికల్, పోతంగల్ గ్రామాలలో బుధవారం రోజు గత నెలలో భూభారతి రెవెన్యూ సదస్సు లో దరఖాస్తు చేసుకున్న విచారణలో భాగంగా రైతులకు ఫీల్డ్ కి వెళ్లి మొఖా పరిశీలన చేసి పంచనామా నిర్వహించినట్లు తహసీల్దార్ రేణుక చౌహాన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో పలు రకాల డి ఎస్ పెండింగ్, మిస్సింగ్ సర్వే నంబర్, పి ఓ టి, ఫ్రెష్ అసైన్మెంట్ సక్సెషన్ మొత్తం పరిశీలించి మొఖా పంచనామా నిర్వహించడం జరిగిందని ఆమె తెలిపారు. షెడ్యూల్ ప్రకారం మండలంలోని అన్ని గ్రామాలలో దరఖాస్తు చేసుకున్న రైతులు అందులో సమస్య ఉంటే ఫీల్డ్ కి వెళ్లి మొఖా పరిశీలన చేసి పంచనామా నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రదీప్, రెవెన్యూ సిబ్బంది,రైతులు,తదితరులు పాల్గొన్నారు

# సమాజానికి ఉపయోగపడే లక్ష్యాలతో జీవించడమే నిజమైన ఆనందం

**సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్, జేడీ లక్ష్మీనారాయణ**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాదు నగరానికి చెందిన తేజస్వి తిరునగరి రచించిన ఫర్స్యూట్ ఆఫ్ హ్యాపినెస్ అనే పుస్తకాన్ని సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్, జేడీ లక్ష్మీనారాయణ ఆవిష్కరించారు. వర్ని లోని మల్లారెడ్డి మెమోరియల్ స్కూల్ లో జరిగిన పుస్తక ఆవిష్కరణోత్సవ కార్యక్రమంలో జేడీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.., సమాజానికి ఉపయోగపడే లక్ష్యాలతో జీవించడమే నిజమైన ఆనందమని అన్నారు. పరస్పర సహకారం, సేవా దృక్పథం, జీవన నైతికతతో కూడిన మార్గం మనల్ని లోతైన ఆనందానికి తీసుకుపోతుందన్నారు. తేజస్వి తిరునగరి చిన్న వయసులోనే ఇలా ఓ అద్భుతమైన విషయాన్ని పుస్తక రూపంలో ప్రజల ముందుకు తీసుకురావడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఆమె రచనలో కనిపించే దృష్టి కోణం, సామాజిక స్పృహ ప్రతి పాఠకునికీ మార్గదర్శిగా నిలుస్తుందన్నారు. రచయిత్రి తేజస్వి మాట్లాడుతూ వస్తువుల వల్ల వచ్చే ఆనందం తాత్కాలికం, కానీ ఒక మంచి పనిని చేసి వచ్చే సంతృప్తి శాశ్వతం అని, నిజమైన ఆనందం కావాలి అనుకునే వారికి తన పుస్తకం ఒక దిక్సూచి అని తెలియజేశారు. మల్లారెడ్డి



మెమోరియల్ స్కూల్ యాజమాన్యం అనంత జనార్ధన్, పాఠశాల డైరెక్టర్ తులసి, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు తిరునగరి శ్రీహరి, మాదం మహిపాల్ ధర్మరెడ్డి, ప్రసన్న వీణరాణి, పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తిప్పారంలో ఘనంగా ఇందిరా మహిళా శక్తి సంబరాలు

**ఐకెపి ఎపిఎం గంగరాజు**

టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి


గాంధారి మండలంలోని తిప్పారం గ్రామంలో బుధవారం నాడు ఇందిరా మహిళా శక్తి సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను స్థానిక గ్రామ సంఘం కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఏపీఎం గంగరాజు మాట్లాడుతూ, మహిళలు బ్యాంకుల నుండి రుణాలు తీసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ మహిళా శక్తి సంబరాల్లో భాగంగా గ్రామంలోని మహిళలందరూ సంఘంలో చేరాలని ఆయన పిలుపునిచ్చారు. బ్యాంకుల నుండి తీసుకున్న రుణాలను వ్యాపార అభివృద్ధికి ఉపయోగించుకోవాలని, సంఘ సమావేశాలను సక్రమంగా నిర్వహించి ఆర్థిక లావాదేవీలను రికార్డులలో నమోదు చేయాలని కోరారు. సీసీ భూమయ్య మాట్లాడుతూ, ఇందిర మహిళా శక్తి సంబరాల కార్యక్రమంలో భాగంగా మహిళా సంఘాలకు లోన్ బీమా మరియు ప్రమాద బీమాను 2029 వరకు అమలు చేస్తున్నట్లు తెలిపారు. సంఘ సభ్యురాలు మరణిస్తే లోన్ బీమా పథకం కింద ₹2 లక్షల వరకు, ప్రమాద బీమా కింద ₹10



లక్షలు నామినీకి చెల్లిస్తారని వివరించారు. వికలాంగుల సంఘాలు, వృద్ధుల సంఘాలను కూడా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. బ్యాంకుల నుండి తీసుకున్న రుణాలపై ఆరు నెలల వడ్డీ రాయితీని ప్రభుత్వం మంజూరు చేసిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం అధ్యక్షురాలు సాయవ్వ, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# “ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు....

**కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దశరథ్ నాయక్**




టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి/లింగంపేట్

ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సాహించేది లేదని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దశరథ్ నాయక్ బుధవారం రోజు లింగంపేట్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎల్లారెడ్డి లో మదన్ మోహన్ రావు చేస్తున్న అభివృద్ధి ని ఓర్వలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆయన అన్నారు. మల్కాపూర్ గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ పెద్దల్ల నర్సింలు కు సంబంధించిన ఇంటికి ఎమ్మెల్యే కు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ప్రతిపక్షాలకు చెందిన నాయకులు ఇల్లు కూల్చివేతపై మొసలి కన్నీరు కారుస్తున్నారని ఆయన తెలిపారు. నర్సింలు కబ్జా స్థలంలో నివాసం ఏర్పాటు చేసినట్లు సంబంధిత అధికారులు సైతం సదరు వ్యక్తికి అనేకసార్లు నోటీసులు ఇచ్చి కూల్చివేయడం జరిగిందని అన్నారు. తమ పార్టీకి ఎమ్మెల్యేకు ఎటువంటి సంబంధం లేదన్నారు. నర్సింలు విషయంలో చట్టం తన పని తాను చేస్తుందన్నారు. ఇప్పటికైనా చిల్లర రాజకీయాలు చేయడం ప్రతిపక్షాలకు సరికాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు మతుర గోవింద్ పాల్గొన్నారు.

# సకాలంలో ఓ నెగిటివ్ రక్తం అందజేత

**26 వ సారి రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచిన బద్దం నిశాంత్ రెడ్డి,**



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు హైదరాబాదులోని సికింద్రాబాద్ యశోద వైద్యశాలలో వేలంపాటి త్రివేణి (43) ఊపిరితిత్తుల మార్పిడి ఆపరేషన్ కావలసిన ఓ నెగిటివ్ రక్తం అందుబాటులో లేకపోవడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు నుసంప్రదించడంతో భిక్కనూరు మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామానికి చెందిన బద్దం నిశాంత్ రెడ్డికి తెలియజేయడంతో వెంటనే కామారెడ్డి నుండి హైదరాబాద్ వెళ్లి సకాలంలో ఓ నెగిటివ్ రక్తాన్ని అందజేయడం జరిగిందని డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ మానవతా దృక్పథంతో 26వ సారి రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచిన గడ్డం నిశాంత్ రెడ్డి,కి ఉప్పల శ్రీనివాస్ గుప్త ,తరపున అభినందనలు తెలియజేశారు. సమాజంలో ఎవరికో ఇబ్బంది వస్తే నాకేమిటి అనే భావనను వదిలి పెట్టాల్సిన అవసరం ఉందని,తోటి వారికి సాధ్యమైనంత వరకు సహాయం చేయాల్సిన అవసరం సమాజంలోని ప్రతి ఒక్క వ్యక్తి పైన ఉందని అలాంటి గొప్ప ఆదర్శవంతమైన వ్యక్తులలో నిశాంత్ రెడ్డి ఒకరిని వీరిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడానికి ముందుకు రావాలని అన్నారు.

# గాదె రుక్మారెడ్డి మెమోరియల్ హై స్కూల్ లో ఘనంగా ఆషాడ మాస గోరింటాకు పండుగ



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

గాదె రుక్మరెడ్డి మెమోరియల్ హైస్కూల్లో ఆషాడ మాస గోరింటాకు పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్స్ రీనా గోపికృష్ణ రజిత మాధవ్ మరియు కమ్మగాని కృష్ణమూర్తి మాట్లాడుతూ ఆషాడ మాసంలో ఆడపిల్లలు సంప్రదాయంగా గోరింటా కును అందంగా అలంకరించుకోవడం తెలంగాణ సంస్కృతి దాన్లో భాగంగా గాదె రుక్మారెడ్డి మెమోరియల్ హైస్కూల్లో సంస్కృతి సాంప్రదాయాలు పిల్లలకు తెలియజేయడం కొరకు ఈ కార్య క్రమాన్ని నిర్వహించామని అన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు చురుకుగా పాల్గొని ప్రకృతి సిద్ధమైన గోరింటాకును తెంపి దానిని రోటిబండలో నూరి పిల్లలు ఉపాధ్యాయులు గోరింటాకుతో అలంకరించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# రీయింబర్స్మెంట్ ఫీజులను విడుదల చేయాలి

**విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడొద్దు...**

**- పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్.**




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న రియంబర్స్మెంట్ ఫీజు స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలని మహబూబాబాద్ జిల్లా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యాలయంలో పిడిఎస్యు ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్న విద్యార్థులకు రావాల్సిన పెండింగ్ ఫీజు బకాయి విషయంలో స్పందించ కుండా విద్యార్థులకు మొండిచేయి చూపిస్తుందని పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ అన్నారు. గత 3 సంవత్సరాల నుంచి విద్యార్థులకు రావాల్సిన ఎనిమిది వేల కోట్ల ఫీజు బకాయిలను చెల్లించకుండా ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడు తుంద న్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల పేద విద్యార్థులకు ఇవ్వాల్సిన రియం బర్స్మెంట్ ఫీజును,స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో దేవా,జీవన్,శేశు కుమార్,హెూమ్ జి,ఉదయ్,బాలు,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమికొన్నత పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి

గాంధారి మండలంలోని గండిపేట్ గ్రామంలో బుధవారం రోజు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక మద న్మోహన్ ఆదేశాల మేరకు గాంధారి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారి పరమేష్గ ఆధ్వర్యంలో ప్రాథమి కొన్నత పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిట్ల సాయి బాబా, మాజీ ఎంపీటీసీ వెంకట్, మాజీ ఉప సర్పంచ్ ఇంద్ర గౌడ్, కాపర్తి రవి, కాశీరాం, ఉ పాధ్యాయుల బృందం తదితరులు పాల్గొన్నారు



# చికిత్స పొందుతూ చిన్నారి మృతి

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్





చికిత్స పొందుతూ చిన్నారి మృతి చెందిన ఘటన మంగళవారం వెలుగు చూసింది. పోలీసులు, స్థానికులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా వున్నాయి. మాక్లూర్ మండల సింగం పల్లి తాండాగ్రామపంచాయతీ. పరిది, ఎలియానాయక్ తాండకు చెందిన బాణావత్ మశస్వి. తండ్రి విజయ్ కుమార్, వయస్సు 4 సంవత్సరాలు. అనే చిన్నారి బాలిక,03. 04. 2025 నాడు విజయ్ కుమార్ కు బంధువులైన పక్కింటి మాలవత్ నారాయణ ఇంటికి ఆడుకుంటూ వెళ్లగా,ఇంటిలో వేడినీటికోసం బకిట్ లో హీటర్ పెట్టగా, దానిని గమనించక, అందులోపడి యశస్వి అనే చిన్నారి విద్యుత్ షాక్ గురై గాయాల పాలయ్యింది. దీనిని గమనించి,వెంటనే వైద్యం కోసం నిజామాబాద్ లోని సుఖీభవ హాస్పిటల్ తరలించారు. డాక్టర్ సలహా మేరకు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కొంపల్లి లోని సురక్ష హాస్పిటల్ తరలించారు. అప్పడినుండి చికిత్సపొందుతూ 08.07. ఉదయం 9.45 కు మృతి చెందారని కుటింబికులు తెలిపారు. ఇట్టి విషయమై మాక్లూర్ ఎస్ ఐ రాజశేఖర్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేట్టామని తెలిపారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలి

**కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలి**

**మోడీ ప్రభుత్వానికి కార్మిక సంఘాల**

**జేఏసీ డిమాండ్**

**సార్వత్రిక సమ్మె సందర్భంగా భారీ ర్యాలీ సభ**

**నిర్వహించిన కార్మిక సంఘాలు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం కార్మిక సంఘాల జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ ఆడిటోరియం వద్ద సభ జరిపి ధర్నా చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సభకు ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి అనిల్, సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్, టియుసిఐ జిల్లా అధ్యక్షుడు ఎం. నరేందర్, ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షుడు మల్లికార్జున్ అధ్యక్షత వహించారు. ఈ సార్వత్రిక సమ్మెకు వక్తలుగా వచ్చిన ఏఐటీయూసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఓమయ్య, సిఐటియు రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగూరు రాములు, టీయుసీఐ జిల్లా ప్రధానకార్యదర్శి ఎం. సుధాకర్, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుడు జి. భూమయ్య మాట్లాడుతూ.. ఈ సార్వత్రిక సమ్మెలో దేశవ్యాప్తంగా 40 కోట్ల మందికి పైగా కార్మికులు పాల్గొని జయప్రదం చేశారన్నారు. ఈ సమ్మె విజయం మోడీ ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక చేసిందన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు అప్పగిస్తున్నదని ఆరోపించారు. అదానీ, అంబానీ, టాటాలకు ఏజెంట్ గా వ్యవహరిస్తుందని, కేంద్ర ప్రభుత్వ విధానాలన్నీ కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేసేలా కొనసాగుతున్నాయన్నారు. ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరించి నిరుద్యోగం పెంచుతుందన్నారు. ప్రజల్లో మత విద్వేషాలను రెచ్చ గొట్టి, ఓట్లు సీట్లు దండుకుంటున్నదన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు పెంచుతూ ప్రజలను దోచుకుంటున్నదన్నారు. ప్రశ్నించిన వారిపై దేశద్రోహులని ముద్రవేస్తూ, ప్రజాస్వామ్య వాదులను నిర్బంధిస్తున్నదన్నారు. గత 70 ఏళ్ల కాలంలో మోడీ ప్రభుత్వ విధానాలు గత ప్రభుత్వాల కంటే అత్యంత ప్రజా వ్యతిరేకంగా కొనసాగుతున్నాయన్నారు. అందులో భాగంగానే కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నదన్నారు. కార్మిక హక్కులను కాలరాసే 4 లేబర్ కోడ్ లను, పని గంటల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్మికులకు కనీస వేతనాలు 26వేలు, కనీస పెన్షన్ 9వేలు అమలు చేయాలన్నారు. సంఘటిత, అసంఘటిత కార్మికులకు ఉద్యోగ, సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు, సుప్రీంకోర్టు తీర్పు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కార్మికులను ఐక్యం చేసి, ఐక్య ఉద్యమాన్ని బలోపేతం చేస్తామన్నారు. సార్వత్రిక సమ్మెను జయప్రదం చేసిన కార్మికులకు విప్లవజేజేలు తెలియజేశారు. ఈ సమ్మెకు సీపీఐ జిల్లా కార్యదర్శి పి. సుధాకర్, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పెద్ద వెంకట్రాములు, సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ, సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల జేఏసీ నాయకులు ఎం. వెంకన్న, రాజేశ్వర్, కిషన్, కిరణ్, రవి, శివకుమార్, స్వర్ణ, రేణుక, రాములు, దేవేందర్, సంధ్యారాణి, కవిత, లక్ష్మణ్, శ్రీనివాస్, రమేష్, మోహన్, సుకన్య, వాణి, స్వరూప, అక్షయ్, పరశురాం, గోవర్ధన్, వసంత, సుకన్య, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

## జన్కంపేట్ లో రహదారి సమస్య..

## కలెక్టర్‌కు గ్రామస్తుల వినతి...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామస్తులు తమ వ్యవసాయ భూములకు దారి సమస్యను పరిష్కరించాలని కోరుతూ బుధవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 18/అ, 18/ఆ, 18/ఇ గల తమ భూములకు పక్కనే ఉన్న పెట్రోల్ ఫిల్లింగ్ స్టేషన్ యజమాని దారి ఇవ్వడానికి నిరాకరిస్తున్నారని వారు కలెక్టర్‌కు వివరించారు. ఎడపల్లి మండల కేంద్రానికి వచ్చిన కలెక్టర్‌కు గ్రామస్తులు ఈ వినతి పత్రాన్ని అందజేశారు. గత ఆరు నెలలుగా ఈ సమస్య గురించి పెట్రోల్ బంక్ యజమానికి విన్నవిస్తున్నా ఆయన స్పందించడం లేదని గ్రామస్తులు తెలిపారు. పెట్రోల్ బంక్ యజమాని దారికి అడ్డంగా గోడ కట్టే ప్రయత్నం చేస్తున్నారని, దీనివల్ల సమీపంలోని వ్యవసాయదారులు, గృహ నివాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు వాపోయారు. సంబంధిత అధికారులతో ఈ విషయంపై తగు విచారణ చేపట్టి శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు కలెక్టర్‌ను కోరారు. దీనిపై స్పందించిన కలెక్టర్, తహసీల్దార్ దత్తాద్రిని విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే, కలెక్టర్



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి బుధవారం కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డితో కలిసి ఇందిరమ్మ ఇళ్ళు, రేషన్ కార్డులు,భూభారతి అమలు తీరుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తులను నిశితంగా పరిశీలిస్తూ,త్వరితగతిన వాటిని పరిష్కరించాలని ఎమ్మెల్యే సూచించారు. పేద కుటుంబాలకు సొంత ఇంటిని కల్పించేందుకు గాను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణ పథకం అమలులో నిర్లక్ష్యానికి తావు లేకుండా వ్యవహరించాలన్నారు. లబ్దిదారులు అందరు ఇంటి నిర్మాణం చేపట్టేలా తోడ్పాటును అందిస్తూ ప్రోత్సహించాలని సూచించారు. ఆర్థిక స్థోమత లేని వారికి ఐకేపీ, మెప్మా ద్వారా రుణాలు ఇప్పిస్తూ, ఉచితంగా ఇసుక అందుబాటులో ఉండేలా చొరవ చూపాలన్నారు. ఇసుక రవాణాలో అక్రమాలకు తావు లేకుండా పకడ్బందీ పర్యవేక్షణ చేయాలన్నారు. అదేవిధంగా అర్హులైన కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని, కొత్తగా పేర్ల నమోదు, తొలగింపు కోసం వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ మంజూరు చేయాలని సూచించారు. మీసేవ కేంద్రాలలో ప్రభుత్వం నిర్ణయించిన రుసుము కంటే అధికముగా వసూలు చేయకుండా చూడాలన్నారు. ఎవరైనా నిర్ణీత రుసుముకంటే ఎక్కువ డబ్బులు డిమాండ్ చేస్తే, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సమీక్షలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హమ్దాన్,బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో,తహసీల్దార్ లు,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెకు ఐద్వా మద్దతు




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా నిజామాబాద్ జిల్లా ఐద్వా మహిళ కమిటీ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత మాట్లాడుతూ మహిళా సంక్షేమానికి సమగ్ర చట్టం చేయాలని, దేశంలో విద్య వైద్యం, ఉద్యోగం, ఉపాధి, మహిళలకు రక్షణ ఇలా బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక రకాల అణిచివేతకు గురవుతున్న దుస్థితి ఉందన్నారు. నిరుపేదలకు రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ కార్మిక హక్కులను కుదించి ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడడమే కాకుండా మహిళలకు రక్షణ కల్పించే విషయంలో కేంద్ర ప్రభుత్వం విఫలమయిందన్నారు. అలాగే ప్రతి రంగంలో పని చేస్తున్న మహిళలకు భద్రత కల్పించాలని, పురుషులతో సమానంగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఉపాధి కూలి రేట్లు పెంచాలని, రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాలని, ప్రతి రంగంలో పనిచేస్తున్న వారికి ఇన్సూరెన్స్, పథకాలు అమలు చేయాలని, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఐద్వా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీదేవి, యశోద, రేఖ, సంగీత, సంపత, లక్ష్మీ, జ్యోతి, ఇతర శాఖ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎడపల్లి తహశీల్ కార్యాలయాన్ని

## ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

నిజామాబాద్ జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి బుధవారం ఎడపల్లి తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో ఆయన కార్యాలయ పనితీరును, ముఖ్యంగా భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా అందిన దరఖాస్తుల పురోగతిని సమీక్షించారు. తహశీల్దార్ దత్తాత్రేయను భూభారతి రెవెన్యూ సదస్సులకు సంబంధించి అందిన దరఖాస్తుల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. మొత్తం 833 దరఖాస్తులు అందినట్లు తహశీల్దార్ వివరించగా, దరఖాస్తుదారులకు రసీదులు అందించారా అని కలెక్టర్ ఆరా తీశారు. అందిన అర్జీలను వాటి కేటగిరీల వారీగా విభజించి, వెంటనే ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని ఆయన ఆదేశించారు. కొత్త రేషన్ కార్డులు,కుటుంబ సభ్యుల పేర్ల నమోదు కోసం అందిన దరఖాస్తులను కూడా వెంటనే పరిశీలించాలని,అర్హులైన వారికి మంజూరీలు అందించాలని కలెక్టర్ సూచించారు. కార్యాలయంలోని పలు రికార్డులను కూడా కలెక్టర్ తనిఖీ చేసి, అధికారులకు అవసరమైన సూచనలు జారీ చేశారు.

## శక్కర్ నగర్ లో కార్డన్ సెర్చ్...

**నేరాల నియంత్రణ కొరకే...**

**ఏసీపీ శ్రీనివాస్...**



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

కమ్యూనిటీ కాంటాక్ట్ లో భాగంగా బోధన్ లోని శక్కర్ నగర్ లో బుధవారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. కాలనీలో ఇంటింటికి తిరిగి వివరాలు సేకరించారు. సరైన ధ్రువపత్రాలు లేని 47 ద్విచక్ర వాహనాలు,5 ఆటోలను సీజ్ చేశారు. నేరాల నియంత్రణకై కమ్యూనిటీ కాంటాక్ట్ నిర్వహి స్తున్నట్లు ఏసీపీ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐలు వెంకటనారాయణ, విజయ్ బాబు,ఎస్సైలు పాల్గొన్నారు..

## ఓలేటి కి ఘన నివాళి



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

నాగులవంచ ఆర్యవైశ్య ప్రముఖులు స్వర్గీయ ఓలేటి రమేష్ చిత్రపటానికి వివిధ పార్టీల నాయకులు, ఆర్యవైశ్య ప్రముఖులు నివాళులర్పించారు. కార్యక్రమంలో మధిర డివిజన్ సిపిఎం కార్యదర్శి మడుపల్లి గోపాలరావు, జిల్లా సిపిఎం నాయకులు సామినేని రామారావు, సిపిఎం నాయకులు వత్సవాయి జానకి రాములు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు ,మండల టిడిపి అధ్యక్షులు తెలుకుంట్ల శ్రీనివాసరావు, సిపిఎం మండల కార్యదర్శి రాచబంటి రాము , రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, చావ అరుణ్ కుమార్ , బోడిపూడి కిరణ్, నాయకులు మునుకుంట్ల సుబ్బారావు, వంకాయలపాటి సత్యనారాయణ,ఆలస్యం బసవయ్య, ఆలస్యం శ్రీను,ఆలస్యం రవి, తోటకూరి వెంకట నరసయ్య , రౌతు అప్పారావు ,సామినేని అప్పారావు, అంబటి లచ్చయ్య, కంచుమర్తి పుల్లయ్య , వెచ్చా మంగయ్య, యల్లంపల్లి చిన్న అప్పారావు, జొన్నలగడ్డ సందీప్ రెడ్డి, తాత శ్రీను, కొత్తమాస్ నరేష్, మైలవరపు లింగయ్య, యేనిసెట్టి రాజేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## అమ్మ నగర్ కాలనీ పరిశీలించిన

## మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ నగరంలోని అమ్మ నగర్ గృహ వాసులు చాలా సార్లు మున్సిపల్ కమిషనర్ ను కలిసి సమస్యలను మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లిన సందర్భంగా మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ ఆ కాలనీని సందర్శించారు. ఇందులో భాగంగా దాదాపు ఒక గంట సేపు కలియ తిరుగుతూ కాలనీ వాసుల సమస్యలు తెలుసుకుంటూ కాలనీలో గల రోడ్డు గుంతలను, రోడ్డుకు ఇరువైపులా డివైడర్ ల మధ్యలో పెరిగిన పిచ్చి మొక్కలను, ముళ్ల పొదలను, వెంకటేశ్వర ఆలయం దగ్గర నిర్మించిన బ్రిడ్జి ప్రక్కన మట్టి రోడ్డు బురదతో ఉండడాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిడ్జికి బిటి లింక్ రోడ్డును త్వరలో పూర్తి చేస్తామని, రోడ్డుకు ఇరువైపుల, డివైడర్ ల మధ్యలో గల పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలను వెంటనే తొలగింప చేసి వన మహోత్సవంలో భాగంగా మంచి చెట్లు పెట్టిస్తామన్నారు. అదేవిధంగా స్ట్రీట్ లైట్లను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. కాలనీలో కుక్కల బెడదను నివారిస్తమని, మూడున్నర ఎకరాలు గల పార్కును అభివృద్ధి చేస్తామని కాలనీ వాసులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ నగర్ సొసైటీ అధ్యక్షుడు రెంజర్ల నరేష్, అమ్మ నగర్ గృహ వాసుల సంఘం అధ్యక్షుడు యెందల కిషన్, ప్రధాన కార్యదర్శి బొబ్బిలి కిషన్, ఉపాధ్యక్షుడు మాడవేడి వినోద్ కుమార్, కోశాధికారి మహేందర్, కాలనీ వాసులు న్యాలం రవి, దగ్గుల మధుసూదన్, పంచరెడ్డి ఎర్రన్న, ప్రవీణ్, ఈశ్వర్, రవి, రాజు, అనిల్, నారాయణ, వారాహి దేవాలయ కమిటీ చైర్మన్ మంచాల జ్ఞానేందర్, మాజీ కార్పోరేటర్ పంచరెడ్డి సూరి తదితరులు పాల్గొన్నారు.



## గుండెపోటుతో వ్యక్తి మృతి

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని ప్రభుత్వాసుపత్రిలో గుండెపోటుతో ఆర్టీసీ ఎంప్లాయ్ శ్రీనివాసరావు అనే వ్యక్తి మృతి.

# “దేవతల పండుగతో అన్ని విధాలుగా మేలు”

**సర్వసమాజ్ కమిటీ కో కన్వీనర్ ఆదే ప్రవీణ్ కుమార్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ప్రతి ఏడాది ఆనవాయితీగా వస్తున్న ఈ దేవతల పండుగ జరుపుకోవడంతో అన్ని విధాలుగా మేలు, సుఖ సౌఖ్యాలు, ఆయురారోగ్యాలు, పాడి పంటలు సమృద్ధిగా పండి అన్ని విధాలుగా అభివృద్ధి చేకూరుతుందని సర్వసమాజ్ కమిటీ కో కన్వీనర్ ఆదే ప్రవీణ్ కుమార్ అన్నారు. సర్వసమాజ్ కమిటీ, శ్రీ విజయ్ కిసాన్ మున్నూరుకాపు సంఘం గాజుల్ పేట్ ఆధ్వర్యంలో ఈనెల 13న ఆదివారం జరిగే ఊర పండుగకూ అంకురార్పణగా గాజులు పేట్ వీధిలల్లో బండారునూ పోశారు. ఈ సందర్భంగా సర్వసమాజ్ కమిటీ కో కన్వీనర్ ఆదే ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మన పెద్దల ద్వారా అనావాయితీగా ఆచారం అనుగుణంగా ఈ ఆషాడ మాసంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని, ఈ దేవతల పండుగలనూ చెయ్యటం ద్వారా పశు సంపద, పాడి పంటలు విపరీతంగా అభివృద్ధి చెందుతాయాని, పిల్లలు, పెద్దలు ఎటువంటి అనారోగ్యాలకు గురి కాకుండా వుంటారని, ఎటువంటి దుష్ట శక్తులు దరిచేరవని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సర్వసమాజ్ కమిటీ జాయింట్ సెక్రటరీలు మల్కాయ్ సుదర్శన్, పసుల రాజు కార్యవర్గ సభ్యులు కొత్మీర్ సతీష్, శ్రీ విజయ్ కిసాన్ మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు సుంకటి ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి పాల్వంచ గంగాధర్, పెద్ద కాపులు కోరడి చిన్న నర్సయ్య, మల్కాయ్ లక్ష్మినారాయణ, కోర్వ భూపాల్, గంట పెద్ద నర్సయ్య, ప్రతినిధులు భైర శైలేందర్, కోరడి గోపి, ఈర్ల సాయన్న, ఆదే నర్సయ్య, వెల్మల్ గంగాధర్, కోటకింది నర్సయ్య, కొత్మీర్ పెద్ద సాయన్న, నరాల చక్రధర్, బెల్లల్ కుమార్, రామాడ్గు బాలకిషన్, మల్కాయ్ మహేందర్, సుంకటి శేఖర్, కోటకింది శేఖర్, కొట్టె సాయిబాబా, సుంకేటి విశాల్, భైర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# ఘనంగా వన మహోత్సవం...

## కలెక్టర్ తో కలిసి మొక్కలు నాటిన ఎమ్మెల్యే...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

పచ్చదనాన్ని పెంపొందిస్తూ, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆహ్లాదకర పర్య వరణం అందించాలనే బృహత్తర సంకల్ప ంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహో త్సవం కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పిలుపునిచ్చారు. కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి తో కలిసి బుధవారం బోధన్ పట్టణంలోని మధుమలంచ డిగ్రీ కళాశాల మైదానంలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి లాంచనంగా మొక్కలు నాటి జిల్లాలో వన మహోత్సవం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వ ర్యంలో 500 మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మొక్కలు నాటాల్సిన ఆవశ్యకత గురించి ఎవరికి వారు గుర్తిస్తూ,విధిగా మొక్కలు నాటాలని సూచించారు. మొక్కల వల్ల పర్యావరణ సమతుల్యం కాపాడబడడంతో పాటు పచ్చదనం పెరిగి సకాలంలో వర్షా లు కురుస్తాయని,జీవ కోటికి స్వచ్ఛమైన ప్రాణ వాయువు లభిస్తుందని గుర్తు చేశారు. ఇది మనకే కాకుండా మన భవిష్యత్ తరాలకు కూడా ఎంతగానో ఉపకరిస్తుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం మొక్కల పెంపకానికి ప్రాధాన్యతను ఇస్తూ పెద్ద ఎత్తున నిధులను వెచ్చి స్తోంద న్నారు. ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగానే కాకుండా, మన అవసరాల రీత్యా కూడా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి,వాటి పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని గుర్తు చేశారు. కొత్త రేషన్ కార్డులను మంజూరు చేస్తూ,సన్న బియ్యం పంపిణీ చేస్తోందని, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్ళను అందిస్తోందని గుర్తు చేశారు. విద్యా రంగ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపదు తున్నామని,తమ పిల్లలను అన్ని వసతులతో కూడిన ప్రభుత్వ బడులలలో చదివించాలని ఎమ్మెల్యే హితవు పలికారు. మహిళల సంక్షేమం, సాధికారత కోసం పెద్ద ఎత్తున నిధులు వెచ్చిస్తున్నామని తెలిపారు.




కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలో వన మహోత్సవాన్ని విజయవంతం చేసేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. పక్షం రోజులలోనే పూర్తి స్థాయిలో మొక్కలు నాటి సంపూర్ణ లక్ష్యం సాధించేలా ముందస్తుగానే ప్రణాళికాబద్ధంగా ఏర్పాటు చేశామని అన్నారు. గత సంవత్స రం వన మహోత్సవం సందర్భంగా 43 లక్షల మొక్కలు నాటగా, వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగింద న్నారు. వివిధ కారణాల వల్ల చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటు తున్నామని తెలిపారు. ఈ ఏడాది జిల్లా వ్యాప్తంగా 51.11 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్దేశి ంచుకున్నామని, ఈ లక్ష్య సాధన కోసం ముందుగానే నర్సారీ లలో మొక్కలను సిద్ధం చేసి, అనువైన ప్రదేశాలలో గుంతలు తవ్వి మొక్కలు సిబ్బంది అందరినీ సన్నద్ధం చేశామని కలెక్టర్ వివరి ంచారు. గత ఏడాది వన మహోత్సవం అమలులో జరిగిన లోటుపాట్లను గుర్తిస్తూ, ఈసారి అవి పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. నాటిన ప్రతి మొక్క బ్రతికేలా, పకడ్బందీగా సంరక్షణ చర్యలు చేపడుతున్నామని, దీని వల్ల ఉపాధి హామీ కూలీలకు ఎక్కువ పని దినాలు లభించడంతో పాటు గ్రామ పంచాయతీలకు కూ డా ఆదాయ వనరులు సమకూరుతాయని కలెక్టర్ అన్నారు. అన్ని వర్గాల వారిని వన మహోత్సవంలో భాగస్వాములు చేస్తూ, జిల్లాలో సంపూర్ణ లక్ష్యాన్ని సాధిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హమ్దాన్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, డీఆర్డీఓ సాయాగౌడ్,సివిల్ సప్లై డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి, తహసీల్దార్ విఠల్,మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, ఏసీపీ శ్రీనివాస్ అధికారులు,స్థానికులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# లక్ష్యాల సాధనకు ప్రణాళికాబద్ధంగా కృషి

## కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి

## ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై సమీక్ష

టైమ్స్ ఆఫ్ వార్త -నిజామాబాద్ కలెక్టరేట్






ప్రభుత్వ కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేస్తూ లక్ష్యాల సాధనకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుంచి కలెక్టర్ వీడియో కాన్ఫరెన్సు ద్వారా ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు, భూసేకరణ, భారీ వర్ష సూచనల నేపథ్యంలో చేపట్టాల్సిన ముందస్తు చర్యలు, భూభారతి తదితర అంశాలపై మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, డీఎల్పీఓలు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, వైద్యాధికారులు, హౌసింగ్ ఏ.ఈలు, ఐకేపీ ఏ.పీ.ఎంలు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష జరిపారు. ఒక్కో మండలం వారీగా ఆయా అంశాలలో ప్రగతిని సమీక్షిస్తూ అధికారులకు, క్షేత్రస్థాయి సిబ్బందికి కలెక్టర్ సూచనలు చేశారు. భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను కేటగిరీల వారీగా విభజిస్తూ, సత్వరమే వాటిని ఆన్లైన్లో ఉప్లోడ్ చేయాలన్నారు. ఆగస్టు 14 నాటికి అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చొరవ చూపాలన్నారు. కాగా భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ చేసిన సూచనల దృష్ట్యా, అవసరమైన ప్రాంతాలలో ముందస్తుగానే అప్రమత్తతతో కూడిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇదివరకు అతివృష్టి సమయాలలో తీసుకున్న చర్యలను సమీక్షించుకుని, ప్రస్తుతం కూడా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు. కొత్త రేషన్ కార్డులు, పేర్ల నమోదు కోసం వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా, వెంటవెంటనే పరిశీలిస్తూ అర్హులకు మంజూరీలు తెలుపాలని సూచించారు. ఎలాంటి విమర్శలకు తావులేకుండా నిబంధనకు అనుగుణంగా వ్యవహ రించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారులు ఇంటి నిర్మాణాలు చేపట్టేలా వారికి ఉచితంగా ఇసుక ఉండేలా చూడాలని, ఈ సందర్భంగా అక్రమాలకు తావు లేకుండా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజోపయోగ పనుల కోసం భూసేకరణ జరిపిన స్థలాలను ఆయా నిర్మాణాల నిమిత్తం సంబంధిత శాఖలకు అప్పగిస్తూ, పనులకు శ్రీకారం చుట్టేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, సూపరింటెండెంట్ల పోస్టులు పెంచేందుకు కృషి చేస్తా

## ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జిల్లాలోని అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, సూపరింటెండెంట్ పోస్టులు పెంచేందుకు తనవంతుగా పూర్తిస్థాయిలో కృషి చేస్తానని నిజామాబాద్ జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్ అన్నారు. వ్యవసాయ శాఖ మినిస్టీరియల్ ఉద్యోగుల ఫోరం (టీఏఎస్ఎంఏ) రాష్ట్ర కార్యవర్గ సమావేశం సదరు శాఖ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీహరి అధ్యక్షతన టీఎన్జీవో జిల్లా కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్ ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జేఏసీ చైర్మన్ సుమన్ మాట్లాడుతూ.. వ్యవసాయ శాఖ మినిస్టర్ ఉద్యోగుల ఫోరం రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిజామాబాద్ జిల్లా లో నిర్వహించినందుకు రాష్ట్ర అధ్యక్ష, కార్యావర్గ బృందాన్ని, ఈ సమావేశానికి విచ్చేసిన వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులకు రాష్ట్ర కార్యవర్గ బృందానికి టీఎన్జీవో నిజామాబాద్ జిల్లా పక్షాన హృదయపూర్వక స్వాగతం పలికారు. వ్యవసాయ శాఖ ఉద్యోగులు చాలాకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి జిల్లాల పునర్విభజన అనంతరం ముఖ్యంగా క్యాడర్ స్ట్రెంత్ విషయాన చర్చిస్తూ జిల్లాల పునర్విభజన, పనిభారానికి అనుగుణంగా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, సూపరింటెండెంట్ పోస్టులను పెంచాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. దాని దిశగా కార్యచరణ చేయాలని, దానికిగాను తనవంతుగా టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో సమన్వయపర్చుకొని, ప్రతి జిల్లాకు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, సూపరింటెండెంట్ ల పోస్టులు పెంచుటకు తనవంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దీనికి గాను వ్యవసాయ శాఖ ఉద్యోగులందరు సంఘటితమై టీఎన్జీవో రాష్ట్ర సంఘంతో పాటు, అట్లాగే రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మారం జగదీశ్వర్, హుస్సేని (ముజీబ్) అన్నల సారద్యంలో ఈ మైలురాయిని అధిగమించుటకు మీరందరూ కలిసి రావాలని కోరుతూ ఉద్యోగుల ఇతరత్రా సమస్యలపై



చర్చించి అనంతరం సమావేశానికి విచ్చేసిన వ్యవసాయ శాఖ రాష్ట్ర ఫోరం అధ్యక్ష కార్యదర్శులను, సదరు శాఖ సీనియర్స్ ను టీఎన్జీవో నిజామాబాద్ జిల్లా పక్షాన ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశానికి టీఎన్జీవో కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు నరాల వెంకట్ రెడ్డి, టీఎన్జీవో కేంద్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, వ్యవసాయ శాఖ ఫోరం రాష్ట్ర కార్యదర్శి అరుణ్ కుమార్, రాష్ట్ర సహాధ్యక్షుడు శ్రీనివాస్, టీఎన్జీవో సహాధ్యక్షుడు చిట్టి నారాయణ రెడ్డి, వ్యవసాయ శాఖలో సుదీర్ఘకాలం పాటు విధి నిర్వహణలో ఉత్తమమైన సేవలు అందించి, సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరై సలహాలు, సూచనలు చేయుటకు విచ్చేసిన వ్యవసాయ శాఖ పుర ప్రముఖులు భూమా గౌడ్, తుకారాం, కోశాధికారి దినేష్ బాబు, టీఎన్జీవో సిటీ అధ్యక్షుడు జాకీర్ హుస్సేన్, టిఎన్జీవో జిల్లా బాధ్యులు జాఫర్ హుస్సేన్, టీఎన్జీవో ఆర్మూర్ యూనిట్ అధ్యక్షులు, వ్యవసాయ శాఖ ఫోరం జిల్లా అధ్యక్షులు శశికాంత్ రెడ్డి, టిఎన్జీవో ముఖ్య వనమాల సుధాకర్, వ్యవసాయ శాఖ వివిధ ఉమ్మడి జిల్లాల నుంచి విచ్చేసిన అధ్యక్ష రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేశారు.

# సార్వత్రిక సమ్మె విజయవంతం...

## సిపిఎం నాయకులు బుర్ర.శ్రీనివాస్ వెల్లడి




టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి మండలంలో మెయిన్ సెంటర్ అంబేద్కర్ చౌరస్తా నుండి గాంధీ చౌక్ వరకు ప్రభుత్వం తీసుకున్న లేబర్ కోడ్లను రద్దు చేయాలని వివిధ సంఘాల నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ప్రవేటు కార్పోరేట్లకే అన్ని కట్టబెడుతూ ప్రవేటు యాజమాన్యం చేతిలో కొన్ని కంపెనీలను పెట్టి ధారాధత్వం చేస్తూ కార్మికులను పనిగంటలు 12 గంటలు పనిచేసే విధంగా ప్రోత్సహిస్తున్న కంపెనీలకు వారు లేబర్ కోళ్లను రద్దు చేయాలని పనికి తగ్గ వేతనం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ దేశవ్యాప్త సార్వత్రికసమ్మె లో ప్రతి ఒక్కరూ పాల్గొన్న ప్రతి కార్మికునికి పనిని కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని వారి డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక విధానాలకు వ్యతిరేకంగా ఈ నిరసన వారు తెలిపారు. దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేసిన కార్మికులకు కర్షకులకు శ్రామికులకు కృతజ్ఞతలు తెలియపరిచారు. పలు సంఘాల నాయకులు సంపూర్ణ మద్దతు తెలిపిన సిఐటియు, సిపిఐ,సిపిఎం, పలు వామపక్ష పార్టీల నాయకులకు కృతజ్ఞతలు తెలియపరిచారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి

## పని దినాలను ఎనిమిది గంటలకే తగ్గించాలి.

## సమ్మెలో సిపిఎం మండల కార్యదర్శి రాచబంటి.



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

కేంద్ర ప్రభుత్వం ,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులపై అవలంబిస్తున్న వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి రాచంటి రాము డిమాండ్. మంగళవారం మండల పరిధిలో దేశవ్యాప్త సమ్మెలో భాగంగా చింతకాని మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ధర్నా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోళ్లను రద్దు చేయాలని కార్మిక చట్టాలను అమలు చేయాలని మే డే స్ఫూర్తితో సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానానికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వాల విధానాలను వ్యతిరేకిస్తూ. రైతు వ్యతిరేక విధానాలను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు , ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడానిని వ్యతిరేకిస్తూ సమ్మెను కొనసాగించారు రైతులకు కావలసిన చట్టాన్ని అమలు చేయాలని రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని కావున రైతులకు కూడా కౌలు రైతు కార్డులు మంజూరు చేసి వారికి కూడా న్యాయం చేయాలని కోరారు ఇవేవీ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వాలు కూడా కేంద్ర ప్రభుత్వం దారిలో నడుస్తూ రైతులు, కార్మికులకు వ్యతిరేకంగా ఇలాంటి విధానాలను తీసుకురావడంసరైన పద్ధతులు కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 282. పని గంటలు 8 నుండి 10 గంటల వరకు పెంచే జీవోను రద్దు చేయాలని నిరసన వ్యక్తం చేశారు అనంతరం నాగులవంచ బస్టాండ్ సెంటర్లో సమ్మెలో భాగంగా జీవో 282 కాగితాన్ని కాల్చి వేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు వత్సవాయి జానకి రాములు ,నన్నక కృష్ణమూర్తి, దేశ బోయిన ఉపేందర్, తోటకూరి వెంకట నరసయ్య, ఆలస్యం రవి, యజ్ఞ నారాయణ, మద్దిని బసవయ్య, కాటబత్తిని వీరబాబు, గడ్డం కోటేశ్వరరావు, ఆశా వర్కర్లు, హమాలీలు మధ్యాహ్న భోజన వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మె విజయవంతం




టైమ్స్ ఆఫ్ వార్త- మాక్లూర్.

దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు ముఖ్య అతితిగా కమలాపురం రాజన్న,పాల్గొని మండల తాసిల్దార్ ఆఫీస్ ముందు మధ్యాహ్న భోజన స్కీం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. కేంద్ర ప్రభుత్వం 29 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కార్మికుల కనీస వేతనం 29 వేల రూపాయలకు పెంచాలని, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ విధానాలను రద్దు చేయాలని, ఉద్యోగ విరమణ చేసిన కార్మికులకు పెన్షన్ను తొమ్మిది వేల రూపాయలకు పెంచాలని, మధ్యాహ్న భోజన కార్మికులకు మెనూ ఛార్జిని ప్రతి విద్యార్థికి 20 రూపాయలకు పెంచి అమలు చేయాలని , వీరికి రావాల్సిన 5 కోట్ల రూపాయల బకాయిలను వెంటనే విడుదల చేయాలని, సివిల్ సప్లై కార్పొరేషన్కు సొంత గోదాంలు నిర్మించాలని, పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ మరియు నిత్యవసర సరుకుల ధరలను తగ్గించాలని మొదలగు డిమాండ్లతో ఈరోజు మండల కేంద్రం ముందు ధర్నా చేసి, తహసీల్దార్ కు మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన స్కీం వర్కర్స్ యూనియన్ నాయకులు సాయమ్మ, ముత్తంపల్లి రాజక్క, ఎన్ విజయ హైమద్బి,సవేరా,పిలత,భూలక్ష్మి, మొదలగు వారు పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కమలాపురం రాజన్న ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు మరియు సిపిఐ మాక్లూర్ మండల కార్యదర్శి నాగం సాయిలు పాల్గొన్నారు

# శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ రూ.7,95,000 భీమా చెక్కు అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ / నందిపేట్

నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండల పరిధిలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బ్రాంచ్ లో కౌల్ పూర్ గ్రామానికి చెందిన గాదారి కమల 3 సంవత్సరాల క్రితం ఏఐపి పాలసీ తీసుకుని అనారోగ్య కారణాల వల్ల మృతి చెందారు. వారి కుటుంబానికి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ రూ. 7,95,000లు నందిపేట్ ఏఎస్ఐ రియాజ్, మాజీ సర్పంచ్ గబ్బర్ సింగ్ చేతుల మీదుగా నామిని అయిన భర్త గాదారి మొగులయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా డీజీఎం సురేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి జీవిత భీమా ఉండాలని భీమా ప్రాముఖ్యతను ఈ కార్యక్రమంలో నగేష్, బ్రాంచ్ మేనేజర్ అనిల్ గౌడ్, సంజీవ్, ఎంప్లాయిస్ సుధాకర్, అర్జున్, డెవలప్మెంట్ ఆఫీసర్స్ పురం మోహన్, చిన్నారెడ్డి, రాజశేఖర్, కళ్యాణ్, సేల్స్ ఆఫీసర్లు వినోద్, ఇస్సపల్లి గంగాధర్, మొగులయ్య, ప్రసాద్ గౌడ్, గ్రామ ప్రజలు ప్పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య

దండేపల్లి మండలం వందూరుగూడ గ్రామానికి చెందిన యువకుడు కోవ మహేందర్ (19) గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై తహసోద్దీన్ తెలిపారు. కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. కోవ మహేందర్ కూలి పని చేసుకుంటూ మద్యానికి అలవాటు పడ్డాడు. గత కొద్ది రోజుల నుండి కడుపు నొప్పి రావడంతో ఆర్ఎంపీ వైద్యుల వద్ద వైద్య చికిత్సలు చేయించుకొని మందులు వాడుతున్నాడు. ఈ నెల 5న కడుపు నొప్పి అధికం కావడంతో మందులు తీసుకువస్తానని దండేపల్లికి వెళ్లాడు. మధ్యాహ్న సమయంలో దండేపల్లికి సమీపంలోగల వాగు వద్ద గడ్డి మందు తాగి స్నేహితునికి ఫోన్ చేశాడు. విషయంను కుటుంబ సభ్యులకు తెలపడంతో వెంటనే లక్షెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

**బీఎల్ టియూ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు దండి వెంకట్, సిద్ది రాములు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

బిజెపి కేంద్ర ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని బీఎల్టియూ రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్, ప్రధాన కార్యదర్శి సిద్ది రాములు డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా జరిగిన సమ్మెలో భాగంగా పాత మున్సిపల్ కార్పొరేషన్ ముందు పార్క్ లో జరిగిన ధర్నాలో బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. సిద్ది రాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎంతో ముందు చూపుతో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన కార్మిక రక్షణ చట్టాలను మోదీ నాయకత్వంలోని బిజెపి కేంద్ర ప్రభుత్వం స్వదేశీ, విదేశీ గుత్త పెట్టుబడిదారుల లాభాల కోసం రద్దు చేసిందని తెలిపారు. మోదీ ప్రభుత్వం చెప్పేది సబ్ కా వికాస్ సబ్ కా సాత్ కానీ ఆయన ప్రభుత్వం అనుసరిస్తున్నది మాత్రం అంబానీ, ఆదాని ఇతర విదేశీ కార్పోరేట్ కంపెనీల వికసించే విధానాలను అనుసరిస్తూ భారత బహుజన కార్మిక వర్గాన్ని గుత్తా పెట్టుబడిదారలకు కట్టు బానిసలుగా మార్చేందుకు నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చిందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో లక్షలాది బీడీ కార్మికులు ఉపాధి పొందుతున్న పరిశ్రమపై ఆంక్షలు విధించిందని, లక్షలాది మంది బీడీ కార్మికుల ఉపాధి దెబ్బతీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కనీసం వేతనం రూ. 26 అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం బహుజన లెఫ్ట్ మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ సబ్బని లత మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఆధిపత్య దోపిడి ఆర్థిక విధానాల వల్ల బహుజన శ్రామిక మహిళల శ్రమ దోపిడి తోపాటు లైంగిక వేధింపులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం మున్సిపల్ కార్పొరేషన్ నుంచి జిల్లా కోర్టు మీదుగా రాజీవ్ గాంధీ ఆడిటోరియం రైల్వే




స్టేషన్ నుంచి ప్రదర్శన నిర్వహించి ధర్నా చౌక్ లో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ బిఎల్ టీయూ నాయకులు కె. రాహుల్, ఆర్. మురళి, గంగా శంకర్, మున్సిపల్ డ్రైవర్స్ యూనియన్ నాయకులు నవీన్, అబ్బాపూర్ సాయిలు, మోహన్ గౌడ్, శ్రీశైలం, రాజేశ్వర్, శ్రీనివాస్, వసంత్, కిషోర్, అమేర్, బహుళజన బీడీ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు ఎం.డి. సయ్యద్, బహుళజన బీడీ టేకేదర్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుదర్శన్, నాయకులు ప్రభాకర్, మారుతి, స్థానిక బిఎల్ టీయూ నాయకులు, మున్సిపల్, బీడీ, భవన నిర్మాణ, ఆటో తదితర రంగాలకు చెందిన కార్మికులకు పాల్గొన్నారు.

## ఐఎఫ్టియు ఆధ్వర్యంలో కార్మికులతో భారీ ర్యాలీ




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

సార్వత్రిక సమ్మె పిలుపులో భాగంగా నిజామాబాద్ నగరంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య ఆద్వర్యంలో శివాజీ చౌక్ నుంచి రాజీవ్ గాంధీ ఆడిటోరియం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి శివకుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు మల్లికార్జున్ మాట్లాడుతూ భారతదేశంలో కార్మిక వర్గం అనేక సంవత్సరాలు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను హక్కులను నరేంద్ర మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చి 50 కోట్ల మంది కార్మిక వర్గానికి ఉరితాళ్లు బిగిస్తుందని ఆరోపించారు. మోడీ తాను అధికారంలోకి వస్తే దేశంలో ఉన్న కూటీర పరిశ్రమలు కాపాడుతనని సంక్షేమ పథకాలు అమలు చేస్తానని, మహిళలు ఆర్థికంగా ఎదిగే విధంగా తమ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని అనేక హామీలు ఇచ్చి తను అధికారంలోకి వచ్చి 12 సంవత్సరాలు అయినా నేటి వరకు ఏ ఒక్క హామీని నెరవేర్చకపోగా ఇప్పటికీ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ స్కీం కార్మికులను పర్మినెంట్ చేయలేదన్నారు. వీరికి పీఎఫ్, ఈఎస్ఐ తదితర సౌకర్యాలు కల్పించలేదని ఆరోపించారు. మన దేశంలో 50 కోట్ల మంది కార్మికులు ఉంటే కేవలం ఏడు కోట్ల మందికి మాత్రమే సామాజిక భద్రత ఉన్నదని మిగిలిన 47 కోట్ల మంది జీవితాలు ఆగమ్య గోచరంగా మారాయని అన్నారు. ఈ నాలుగు లేబర్ కోడ్ లు అమలు చేసి ఆదాని అంబానీ విదేశీ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసి కార్మికులను కట్టు బానిసలు చేయటమే అవుతుందని ఆరోపించారు. ఈ ప్పటికైనా నరేంద్ర మోడీ తన కార్మిక వ్యతిరేక విధానాలను మానుకోవాలని నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 282 ను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోహన్, రాజు, ఎల్లప్ప, దాసు, ఇమ్రాన్, రైస్, వకీలు భాయ్, గంగాధర్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నామవరంలో ఉపాధ్యాయుల, విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

పాఠశాలప్రధానోపాధ్యాయులు గండేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన సమావేశం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీమతి బొల్లికొండ మంగమ్మ , తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు ఉపాధ్యాయినులు హాజరయ్యారు.ప్రధానోపాధ్యాయులు సమావేశంలో ముఖ్యాంశాలను వివరించారు:నూతన విద్యా సంవత్సరం ప్రారంభంలో తల్లి దండ్రులకు స్వాగతం పలికారు.నేటి యుగంలో విద్యార్థులకు అభివృద్ధికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు డిజిటల్ లెర్నింగ్ ఎంతగా దోహదపడుతున్నాయో వివరించారు. భాగ స్వాములుగా



తల్లిదండ్రులుఅనే దృక్పథంతో ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే తల్లి దండ్రులు తప్పకుండా పాల్గొనాలని సూచించారు.పాఠశాల అభివృద్ధి కోసం ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి వివిధ కమిటీలు ఏర్పాటు చేసిన విషయాన్ని తెలియజేశారు.ఇంటి వద్ద విద్యార్థుల కోసం ఒక చదివే మూలఏర్పాటు చేసి, దాని ఫోటోలను గ్రూప్లో పంపించాలని తల్లిదండ్రులను కోరారు.విద్యార్థులు ప్రతిరోజూ హోమ్ వర్క్ పూర్తి చేయడం, బాహ్య పఠనాన్ని అలవాటు చేసుకోవడం, ఉదయం 5 గంటలకు లేచి తరగతి ఉపాధ్యాయులతో ఫోన్ ద్వారా చదవడం వంటి నిబంధనలను పాటించాల్సిందిగా వివరించారు.తదనంతరం తల్లిదండ్రులకు తమ అభిప్రాయాలు వెల్లడించే అవకాశం కల్పించబడింది. చివరగా ఉపాధ్యాయులు సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ విధంగా ఈ రోజు నిర్వహించిన సమావేశం సఫలీకృతమైంది.

## రెపే కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశం..

**నూతనకల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పశుల అశోక్**

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)



నూతనకల్ మండలంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రేపు జరగబోయే కాంగ్రెస్ పార్టీ జిల్లా సమీక్ష సమావేశాన్ని విజయవంతం చేయాలని మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పశుల అశోక్ యాదవ్ కోరారు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహిస్తున్న సమీక్ష సమావేశానికి రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు పార్టీ కార్యక్రమాలపై నిర్వహించే సమీక్ష సమావేశానికి ప్రతి గ్రామం నుండి యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బూత్ స్థాయి అధ్యక్షులు హాజరు కావాలని కోరారు. అదేవిధంగా నాగారం మండల అధ్యక్షుడు యాకుబ్ అలి నాగారం మండలం లోని ప్రతి గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## అఖిల భారత ఐక్య రైతు సంఘం నిరసన



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

కేంద్ర ప్రభుత్వ రైతు కార్మిక ప్రజావ్యతిరేక విధానాల విధానాలను ఉత్సవ ఉంచుకోవాలని డిమాండ్ చేస్తూ చింతకాని మండలం నాగులంచ గ్రామంలో అంబేద్కర్ బొమ్మ సెంటర్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు ఊరేగింపు నిర్వహించి సభ నిర్వహించడం జరిగింది .ఈ సభలో అఖిలభారత ఐక్య రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి ప్రసంగించినారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు మొర్రి మేకల నాగరాజు ,పరస గాని తిరపయ్య, బైరు సాంబ, పడిశాల వెంకన్న , నాగ సురేష్ ,ఆలస్యం కృష్ణమూర్తి లింగబాబు ఎస్ కే ఆదామ్, వరరాజు ,శివ ,ఆదినారాయణ పాల్గొన్నారు.

## నాగులవంచ బస్టాండ్ సెంటర్లో సిఐటియు, సిపిఎం సమ్మె.



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోళ్లను రద్దు చేయాలని కార్మిక చట్టాలను అమలు చేయాలని మే డే స్ఫూర్తితో సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానానికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వాల విధానాలను వ్యతిరేకిస్తూరైతు వ్యతిరేక విధానాలను, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడానిని వ్యతిరేకిస్తూ అదే దారిలో నడుస్తున్న రాష్ట్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 282. పని గంటలు 8 నుండి 10 గంటల వరకు పెంచే జీవోను నాగులవంచ బస్టాండ్ సెంటర్లో సమ్మెలో భాగంగా కాల్చి వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు సిఐటియు నాయకులు మరియు సిపిఎం కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# ఎడపల్లి గురుకుల పాఠశాల బాలికల వినూత్న కృషి...

**ఖాళీ స్థలంలో వరిసాగు....**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి శివారులోని బాలికల గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థినులు మరోసారి తమ వినూత్న ఆలోచనతో ఆదర్శంగా నిలిచారు. పాఠశాలకు చెందిన ఖాళీ స్థలంలో వారే స్వయంగా వరి పంటను సాగు చేసేందుకు బుధవారం వరి నాట్లు వేశారు. పదవ తరగతి, ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్న బాలికలు రెండు బృందాలుగా ఏర్పడి ఉత్సాహంగా వరి నాట్లు వేయడం చూపరులను ఆకట్టు కుంది. పాఠశాల ప్రాంగణంలోని 28గుంటల ఖాళీ స్థలాన్ని ఇప్పటికే చదును చేసి, దుక్కులు దున్ని, నీరు పారించి దమ్ము చేశారు. జిల్లాలో మరెక్కడా లేని విధంగా గురుకుల పాఠశాల బాలికలు ప్రతి ఏటా కొత్త రకం పంటలు పండిస్తూ ఇతరులకు స్ఫూర్తినిస్తున్నారు. గతంలో పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, బాలికల ఈ కృషిని చూసి స్వయంగా గ్రీన్ పాలిహౌస్ నిర్మాణానికి హామీ ఇచ్చారు. ఇందులోనే సేంద్రీయ



కూరగాయలు పండించాలని కూడా ఆయన సూచించారు. ఎమ్మెల్యే ఇచ్చిన ఈ స్ఫూర్తితోనే బాలికలు వరి నాట్లు వేసినట్లు తెలిపారు. ఎరువులకు బదులుగా,పాఠశాలలోనే స్వయంగా తయారుచేసిన సేంద్రీయ మందు లతో పంటలు పండిస్తామని వారు వెల్లడించారు. చాలా పాఠ శాలల్లో అనువైన వాతావరణం,ప్రహరీ గోడలు ఉన్నప్పటికీ, ఉపాధ్యాయుల పర్యవేక్షణ లేకపోవడంతో ఖాళీ స్థలాలు వృధాగా పోతున్నాయి. ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తున్న ప్పటికీ, ప్రధానోపాధ్యాయులు



పెద్దగా పట్టించు కోవడం లేదు. అయితే ఎడపల్లి గురుకుల పాఠశాల విద్యా ర్థినులు కూర గాయలతో పాటు వరి పంటను కూడా సాగు చేస్తూ ఆదర్శంగా నిలు స్తున్నారు.పాఠశాల ప్రధానో పాధ్యా యుడు గంగ శంకర్, ఇన్ ఛార్జి వ్యవసాయ ఉపాధ్యాయుడు రాజు పనులను దగ్గరుండి పర్య వేక్షించారు. బాలికల ఈ కృషి భవిష్యత్ తరాలకు వ్యవ సాయం పట్ల ఆసక్తిని పెంచడమే కాకుండా,సేంద్రీయ వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పిస్తుందని పలువురు ప్రశంసించారు.

## నేడే శ్రీ శారద సేవా సమితి వారి ఆధ్వర్యంలో గురు పౌర్ణమి వేడుకలు

**హాజరుకానున్న పోచారం శ్రీనివాస్ రెడ్డి**



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

నేడే గురువారం ఆషాఢమాస పౌర్ణమి రోజున వ్యాస మహర్షి జన్మదిన సందర్భంగా వ్యాస పౌర్ణమినాడు మన అందరికి జ్ఞానమును అందించిన జ్ఞాన సరస్వతి లీలా రూపముగా ఉన్న అమ్మ కు తప్పస్సుతో మెప్పించి దర్శించుకున్న వ్యాస మహర్షి జన్మదినాన్ని గురు పూజా ఉత్సవంగా జరుపుకొని గురువులను సన్మానించడం అనాదిగా వస్తున్న సంప్రదాయం. అందులో భాగంగా శ్రీ శారదా మా లా ధారణ వేయించి బాన్సువాడ లో జ్ఞాన సరస్వతి వెలయుటకు కారణబూతులైన గురువులు శ్రీ శ్రీ శ్రీ మంగళగిరి నరసింహామూర్తి ని గురువారం నాడు శ్రీ శారదా సేవా సమితి బాన్సువాడ వారి ఆధ్వర్యంలో ఘనముగా సన్మానించి పాద పూజ చేస్తున్నారు. ముఖ్య అతిథిగా పోచారం శ్రీనివాసరెడ్డి వస్తున్నారు. ఆలయ ధర్మ కర్త పోచారం శంభు రెడ్డి పర్యవేక్షణలో కార్యక్రమం జరుగుతుంది.గురు ఆశీస్సులు ఉంటే అంతా శుభము. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నాము. ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డికి ఆహ్వానం.తేది 10.07.2025 వ్యాస మహర్షి జన్మదిన సందర్భంగా గురు పౌర్ణమి రోజున శారదా ఉపాసకులు, గురువులు చేర్యాల స్వామిజికిశారదా సేవా సమితి తరఫునపాదపూజకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పోచారం శ్రీనివాసరెడ్డిని కలసి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ శారద సేవా సమితి ప్రతినిధులు డాక్టర్ కొత్వాల్ తుకారం గురుస్వామి, శ్రీ జ్ఞాన సరస్వతి దేవి ఆలయ ప్రధాన అర్చకులు కాశీ సంతోష్ శర్మ ,పంతులు విజయ పంతులు, అర్సపల్లి వెంకట్రాంరెడ్డి తోపాటు తదితరులు, పాల్గొన్నారు

## దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బాన్సువాడ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

దేశవ్యాప్త ఒక్కరోజు సమ్మెలో భాగంగా ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు బుధవారం నాడు ధర్నా నిర్వహించారు. డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సబ్ కలెక్టర్ కిరణ్మయి కి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దుబాస్ రాములు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పై కార్మికులు పోరాడి.కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు కోడ్. లుగా విభజించి కార్మిక వర్గానికి తీవ్ర అన్యాయం చేస్తుందని ఆయన విమర్శించారు. కార్మికులకు ఎనిమిది గంటల పని విధానం అమలు చేయాలని, హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, హమాలీలకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు, రాష్ట్రంలో లేబర్ సంక్షేమ బోర్డును పునరుద్ధరించి, భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఏ ఐ టి యు సి జిల్లా అధ్యక్షులు, బాన్సువాడ డివిజన్ ఏఐటీయూసీ కార్యదర్శి డి. శంకర్ మాట్లాడుతూ సివిల్ సప్లై హమాలీలు, మధ్యాహ్న భోజన కార్మికులు, హాస్పటల్ కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కొరకు కార్మికులు ఐక్యంగా ఉండాలని వారు తెలిపారు. బాన్సువాడ హాస్పిటల్ కార్మికులకు మూడు నెలల బకాయి వేతనాలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్త సాయిలు, భూమయ్య, కమ్మరి రాములు, టి.శ్రీనివాస్, సర్దార్, పి. శ్రీనివాస్, గంపల సాయిలు, వల్లెపు గంగాధర్ ,హాస్పిటల్. కార్మికులు రేణుక, కళ్యాణి, సురేఖ,రజియా బేగం, సుశీల, తదితరులు, పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెలో సీపీఐ మండల నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



సార్వత్రిక సమ్మెలో భాగంగా చింతకాని మండల కేంద్రంలో సమ్మెలో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి ,సీపీఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, సీపీఐ మండల సహాయ కార్యదర్శిలు మార్గం శ్రీను, అబ్బురి మహేష్ ,సీపీఐ మండల నాయకులు గోగుల ఆది, పదిలం వెంకట నరసయ్య, సింగారపు సత్యనారాయణ, సీపీఐ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (10-07-2025)_times of varha main (13-2).qxd 7/10/2025 6:21 AM Page 7

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# ఇందిరా మహిళా శక్తి సంబరాలు

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

మహిళా అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఏపీఎం రాజిరెడ్డి అన్నారు.బుధవారం కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలం అడ్లూరు ఎల్లారెడ్డి లో మహిళ సంఘాల సభ్యులతో ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలకు వడ్డీ లేని రుణాలు అందిస్తుందన్నారు. సంఘాలలో లేని మహిళలను గుర్తించి సంఘాలలో చేర్చాలన్నారు. మహిళా శక్తి కార్యక్రమం కింద మహిళా సంఘ సభ్యులచే పాఠశాల విద్యార్థుల దుస్తులను కుట్టించడం జరుగు తుందని, గేదెలు, మదర్ యూనిట్స్, పెరటి కోళ్ల



పెంపకం, పాల ఉత్పత్తుల కేంద్రాలు , మహిళా శక్తి క్యాంటీన్లు, సోలా ప్లాంట్ లాంటివి నిర్వహిస్తున్నామన్నారు. శ్రీనిధి ద్వారా ప్రభుత్వ అందిస్తున్న లోన్ బీమాలో మరణించిన సభ్యులకు 63,348 రూపాయల బీమా అందించడం జరుగుతుందన్నారు. 2025-26 లో ఇందిరా అమ్మాయిల శక్తి సంబరాల్లో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కోస్తా ఎస్ ఎస్ జి ఎస్ వృద్ధుల సంఘం ఏర్పాట్లు, కిషోర్ బాలికల సంఘాల ఏర్పాటు, బ్యాంకు లింకేజీ, శ్రీనిధి లోన్లపై, బకాయి పడిన సంఘాలు, వికలాంగుల సంఘాలు, ఎన్ పి ఏ, డైరీ ఫార్మ్, ఎంటర్ప్రైజెస్, వి ఎల్ ఆర్ సంఘంలో అభివృద్ధి కార్యక్రమాలు మొదలగు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో సిసి అబ్బ లింగం, ఏ ఎన్ ఎం రుక్మిణి, వివో ఏ లు గంగమణి, సునీత, వివో అధ్యక్షురాళ్లు అనురాధ,లలిత, స్వరూప, లత లతోపాటు మహిళా సంఘ ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జుక్కల్‌లో విజయవంతం..

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:



దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా జూకల్ మండల కేంద్రంలో మహాత్మ బసవేశ్వర చౌక్ నుండి. డాక్టర్ అంబేద్కర్ చౌక్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో. అంగన్వాడి. ఆశ. మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులు. గ్రామపంచాయతీ కార్మికులు. బిచ్కుంద మున్సిపల్ కార్మికులు. అసైన్డ్ పోడు రైతులు. అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో. సిఐటియు. జిల్లా కమిటీ సభ్యులు. సురేష్ గొండ. అజయ్ కుమార్. పాల్గొని మాట్లాడినారు. అంబేద్కర్ విగ్రహం చౌకలో. సిఐటియు. జిల్లా కమిటీ సభ్యులు సురేష్ గొండ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ ని తెచ్చింది ఈ నాలుగు లేబర్ కోట్లు కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దుచేసి. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాటివిటీ చెల్లిస్తూ కనీస వేతనం వివిధ రంగాల కార్మికులందరికీ 36వేల రూపాయలు ఇవ్వాలని ఈ సందర్భంగా సురేష్ గొండ కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం 12 గంటల పనిచేయాలని నాలుగు లేబర్ కోడ్స్ తీసుకురావడం కార్మిక లోకానికి తీవ్ర అన్యాయం చేసినట్లేనని విమర్శించారు. కార్మికులకి కనీస అవసరాలని కల్పించకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల జీవితంలో చెలగాటమాడుతున్నాయని. అంగన్వాడి. ఆశ. మున్సిపల్. గ్రామపంచాయతీ. మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులు. ఆర్ పి ల కు. ఉద్యోగ భద్రత కల్పించాలని స్వతంత్రం వచ్చి 77 ఏళ్లు గడిచిన నేటికీ. పిఎఫ్. ఈఎస్ఐ. సౌకర్యం కల్పించకపోవడం కనీస వేతనాలు అమలు కాకపోవడం. కార్మికుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిదర్శనం గా ఉందని విమర్శించారు రాష్ట్ర ప్రభుత్వం. జీవో నెంబర్ 2 82. తీసుకొచ్చి కార్మికులకు 10 గంట లు. పనిచేయాలని జీవో జారీ చేయడం కార్మిక వర్గ వ్యతిరేకంగా పనిచేస్తుందనడానికి నిదర్శనమని విమర్శించారు. ర్యాలీగా వెళ్లి జుక్కల్ తాసిల్దార్ కి. అన్ని రంగాల కార్మికులు తమ తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాలు అందివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో.సిఐటియు.నాయకులు. సురేష్ గొండ. అజయ్ కుమార్. గోవింద్. వీరన్న. సాయిలు.రూప్ సింగ్.భూమయ్య. సాయిలు. సరస్వతి. నరసింహులు. శ్రీనివాస్ రావు. సిహెచ్.నాగనాథ్. బాలాజీ. వీరితో పాటు. అంగన్వాడి. ఆశ. గ్రామపంచాయతీ. మున్సిపల్. మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులు. అసైన్డ్ పోడు రైతులు. తదితరులు పాల్గొన్నారు.

# బాన్సువాడ సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా..

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:



సిఐటియు పిలుపుమేరకు దేశవ్యాప్త సమ్మె చేయడం జరిగింది. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఖలీల్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత జీవితాంతం పరిపాలిస్తామని భ్రమలో బతికిస్తున్నారు కానీ ఇది అసాధ్యం ఎంతోమంది వీరులు వాళ్ల ప్రాణాలు త్యాగం చేసి కార్మికుల 29 చట్టాలు సాధించుకున్నారు కానీ బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను కాళ్ల రాస్తూ నాలుగు కోట్లుగా విభజించింది ఆ కోడ్లల్లో కార్మిక వర్గాన్ని పూర్తిగా నష్ట పోతారు బిజెపి ప్రభుత్వం ఆలోచన పెట్టుబడులు దారుల కోసం పెట్టుబడిదారులకు కార్మికులతో ఎనిమిది గంటల పని విధానాన్ని తీసేసి 14 గంటలు పని చేపించాలని ఆలోచనలో ఈ కోడ్లు తెచ్చింది ఇప్పటికైనా తనను మారుస్తూ కార్మికులకు న్యాయం చేయా లి ఈ అన్ని రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు తీర్పు మేరకు సుప్రీంకోర్టు తీర్పు మేరకు కనీస వేతనాలు26000 రూపాయలు ఇవ్వాలి, పీఎఫ్, ఈఎస్ఐ, కల్పించాలి ,ఉద్యోగ భద్రత స్థానిక సమస్యలు పరిష్కరించాలి, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం వచ్చిన తర్వాత ఆటో కార్మికులకు 12 వేల రూపాయలు ఇస్తామని ఎన్నో బహిరంగ సభలలో హామీ ఇవ్వడం జరిగింది. ఆ హామీ అమలు చేయలేదు. ఇప్పటికైనా ఆటో కార్మికులు అందరికీ ఆదుకోవాలని కోరుతున్నాము. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత పనిచేస్తున్న కార్మికులకు కేంద్ర ప్రభుత్వం ఏమి ఇవ్వకున్నా కచ్చితంగా మా రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు మేము అండగా ఉంటామని మీ హామీలన్నీ అమలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నో బహిరంగ సభలలో హామీల వర్షాలు కురిపించడం జరిగింది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల కు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, చెయ్యకపోతే ఇంతకన్నా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరిస్తున్నాము. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ మహాదేవి ,ఆశా వర్కర్ విజయ, మున్సిపల్ వర్కర్ అధ్యక్షుడు బుజ్జి గారి సాయిలు, లోకల్ ఆటో యూనియన్ అధ్యక్షుడు చాంద్, ఆసిఫ్ ఖాన్ ,అంగన్వాడి ఆయాలు, గ్రామ పంచాయతీ వర్కర్లు, పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరా మహిళా శక్తి సంబరాలు

## ఐకెపి ఎపిఎం, శ్రీనివాస్

టైమ్స్ ఆఫ్ వార్త -భిక్కనూర్



మండలంలోని వివిధ గ్రామంలో బుధవారం నాడు ఇందిరా మహిళా శక్తి సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను స్థానిక గ్రామ సంఘంలో లేదాగ్రామపంచాయతీ కార్యాలయంలో ర్వహించారు.ఈ కార్యక్రమంలో ఐకెపి ఏపీఎం శ్రీనివాస్ మాట్లాడుతూ, మహిళలు బ్యాంకుల నుండి రుణాలు తీసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ మహిళా శక్తి సంబరాల్లో భాగంగా గ్రామంలోని మహిళలందరూ సంఘంలో చేరాలని ఆయన పిలుపునిచ్చారు. బ్యాంకుల నుండి తీసుకున్న రుణాలను వ్యాపార అభివృద్ధికి ఉపయోగించుకోవాలని, సంఘ సమావేశాలను సక్రమంగా నిర్వహించి ఆర్థిక లావాదేవీలను రికార్డులలో నమోదు చేయాలని కోరారు.ఇందిర మహిళా శక్తి సంబరాల కార్యక్రమంలో భాగంగా మహిళా సంఘాలకు లోన్ బీమా మరియు ప్రమాద బీమాను 2029 వరకు అమలు చేస్తున్నట్లు తెలిపారు. సంఘ సభ్యురాలు మరణిస్తే లోన్ బీమా పథకం కింద ₹2 లక్షల వరకు, ప్రమాద బీమా కింద ₹10 లక్షలు నామినీకి చెల్లిస్తారని వివరించారు.



వికలాంగుల సంఘాలు, వృద్ధుల సంఘాల కిషోర బాలిక సంఘాల ఏర్పాట్లనుకూడా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. బ్యాంకుల నుండి తీసుకున్న రుణాలపై ఆరు నెలల వడ్డీ రాయితీని ప్రభుత్వం మంజూరు చేసిందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సీసీలు, సీఏలు, గ్రామ సంఘం అధ్యక్షురాలు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తా...

## రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా పి. రామదాసు గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ చెందిన పి. రామదాసు గౌడ్ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితు లయ్యారు.తనపై నమ్మకంతో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించినందుకు కాంగ్రెస్ అధిష్టానానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రామదాసు గౌడ్ మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. పార్టీ బలోపేతానికి కృషిచేస్తున్న నాకు టీపీసీసీ గుర్తించి ఈ పదవి ఇవ్వడం సంతోసంగా ఉందన్నారు. పార్టీ బలోపేతానికి ఎల్ల వేళలా కృషి చేస్తానన్నారు. ఈ పదవి రావటానికి కృషిచేసిన పిసీసీ అధ్యక్షుల కి, ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియాజేశారు.

# బాలానగర్ పారిశ్రామిక ప్రాంతంలో దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె ర్యాలీ..

## సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం లోని బాలానగర్ పారిశ్రామిక ప్రాంతంలోనీ నర్సాపూర్ ఎక్స్ రోడ్ నుండి దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె ర్యాలీ ప్రారంభమైంది ఈ ర్యాలీకి సిఐటియు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ టిపిసిసి లేబర్ సెల్ మరియు ఐ ఎన్ టీ యు సి రాందాడి సుదర్శన్ రెడ్డి లు, సబ్బని భాస్కర్ లు పాల్గొని వారు మాట్లాడుతూ బీజేపీ కేంద్ర ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన నుండి కార్మికుల పొట్ట కొడుతూ కార్పొరేట్ గద్దలకు పెడుతున్నారు అని దాంట్లో భాగంగా నే కార్మికులను కట్టు బానిసలుగా చేసే నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చారు అన్నారు. కార్మికులకు యూనియన్ పెట్టుకునే అవకాశం లేకుండా చేస్తుంది. కార్మికులకు సేవంత్ పే కమిషన్ ప్రకారం రూ.27,650 కనీసం ఇవ్వాలని చెపుతుంటే, కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఫ్లోర్ లెవల్ కనీస వేతనాల కమిటీ ల ఆధ్వర్యంలో దేశ ప్రధాని కార్మికులకు కనీస వేతనం రోజుకు రూ 178లు ఉండాలని, అంటే నెలకు రూ4,658లు ఉండాలని చట్టం చెసారు. ఇది కార్మికుల మీదా కేంద్ర ప్రభుత్వం కీ ఉన్న ప్రేమ అని ఆవేదన వ్యక్తం చెసారు. దేశం లో నిత్యావసర ధరలు బగ్గు మంటున్నాయి ధరలకు తగ్గట్లు గా దేశం లోని ప్రతి కార్మికులకు కనీస వేతనం రూ 26,000లు ఇవ్వాలని సమ్మె సందర్భంగా డిమాండ్ చెసారు. స్కిం వర్కర్స్ లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తుంచాలని అన్నారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వం తక్షణమే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చెయ్యాలని లేని పక్షం లో బీజేపీ ప్రభుత్వం ప్రజలు,కార్మికులు,వ్యవసాయ కూలీ లు తగిన బుద్ధి చెప్పే వరకు ఊరుకోరు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో నాయకులు సీఐటీయూ నుండి అనిత, సబియా, వి. వెంకట్ నర్సయ్య, మల్లేష్, యాదవరెడ్డి, మహిళా సంఘం మండల కార్యదర్శి ఏ. విజయ, అధ్యక్షులు రాలు సుగుణ, డివైఎస్ఐ మండల కార్యదర్శి చైతన్య రెడ్డి, కర్కల ఉపేందర్ రెడ్డి, కాస నర్సింహా యాదవ్, కావలి గోపాల్, మండల సంపత్ కుమార్, సాయిపేట మల్లేష్, గోకర్ల లక్ష్మి నారాయణ, మోహన్ రావు,రమణ, నాగరాజు, లక్ష్మి, వనిత, స్వాతి, మౌనిక, వినోద, లక్ష్మి భాయ్, విజయ లక్ష్మి, సుమలత, భాషమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# 11న జిల్లా యూత్ కాంగ్రెస్ సమావేశాన్ని విజయవంతం చేయాలి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ నియోజకవర్గం రుద్రూర్ మండలంలోని పలు గ్రామాలలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇందూరు చంద్రశేఖర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నితిన్ పటేల్, ఉపాధ్యక్షులు మహేష్ ల ఆధ్వర్యంలో జూలై 11 శుక్రవారం రోజున బాన్సువాడ నియోజకవర్గం కేంద్రంలోని శ్రీనివాస గార్డెన్స్ లో ఉదయం 11 గంటలకు తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కడి శివ చరణ్ రెడ్డి ప్రత్యేక పర్యవేక్షణలో జిల్లా స్థాయి యూత్ కాంగ్రెస్ సమావేశం నిర్వహిస్తున్న సందర్భంగా కార్యకర్తలు, యువకులు ,పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునివ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ నిసార్, రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరత లేకుండా చూడాలి

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్



యూరియా కొరత లేకుండా చూడాలని భారతీయ కిసాన్ సంగ్ జిల్లా అధ్యక్షుడు పైడి విట్టల్ రెడ్డి సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో మండల స్థాయి భారతీయ కిసాన్ సంఘ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వెంటనే రైతుల రుణమాఫీని చేయాలని పేర్కొన్నారు. విద్యుత్ ఎరువుల సమస్యలపై రబి సీజన్లో సన్న వరి ధాన్యానికి ₹500 బోనస్ ఇవ్వాలన్నారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన రైతు రుణమాఫీ రెండు లక్షల వెంటనే పూర్తి చేయాలని పేర్కొన్నారు. రెవెన్యూ సమస్యలపై చర్చించారు. కార్యక్రమంలో భాగంగా తిర్మన్ పల్లి గ్రామానికి చెందిన మార నారాయణరెడ్డినీ నూతన కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘం మండల అధ్యక్షుడు కొప్పుల నర్సారెడ్డి, మండల వ్యవసాయ అధికారి ప్రజాపతి, వివిధ గ్రామాల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఉత్తునూరులో ఇందిర మహిళా శక్తి సంబురాలు



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సదాశివనగర్ మండలం ఉత్తునూర్ గ్రామంలో బుధవారం ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించారు. బెస్ట్ చిన్న సంఘాలను ఎన్నుకున్నారు. ప్రభుత్వం మహిళలకు వడ్డీలేని రుణాలు అందిస్తుందన్నారు. ఇందులో భాగంగా లోన్లు, ప్రమాద బీమా, సోలార్ ప్లాంట్ లు, పెరటి కోళ్ల పెంపకం, సంఘాలలో లేని మహిళలను గుర్తించి సంఘాల్లో చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం అధ్యక్షురాలు బలంభాయ్, సీసీ సౌజన్య, రజిత, వివోఏ ప్రవీణ్, మహేశ్వరి, రజిని, షాహిన్ గ్రామ సంఘాల సభ్యులు పాల్గొన్నారు

# కల్తీ కల్లు భాదితులను పరామర్శించిన మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు...

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గ శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు ఆదేశాలనుసారం హైదర్ నగర్ డివిజన్ సీనియర్ నాయకులు సింగం శ్రీకాంత్, వెంకటేష్ యాదవ్ ,షేక్ షరీఫ్ , ఎండి కలీం తో కలిసి మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు బాధితులని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన నిమ్స్ వైద్యులతో మాట్లాడగా వారు 25 మంది ఐసీయూలో అడ్మిట్ ఉన్నారని వారి పరిస్థితి నిలకడగా ఉందని, కాకపోతే క్రియాటిన్ లెవెల్స్ 4 నుంచి 6 మధ్యలో ఉండటం ఆందోళనకరమని ఇద్దరికీ డయాలసిస్ జరుగుతుందని వారు తెలియజేశారు. ఈ సందర్భంగా మాధవరం రంగారావు మాట్లాడుతూ కేవలం మెరుగైన వైద్యం మాత్రమే కాదు బాధిత కుటుంబాలకి , చనిపోయిన వారి కుటుంబాలకి కాంగ్రెస్ ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని, ఇందుకు కారణమైనటువంటి వారి మీద కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హాస్పిటల్లో అడ్మిట్ కానీ వారు అనేకులు ఉన్నారని, అలాంటి వారిలో ఇంట్లోనే మరణించిన హైదర్ నగర్ స్వరూప కూడా ఒకరని ఆయన తెలియజేశారు.



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
10-07-2025


## సంపదను సృష్టించేవారికే మా మద్దతు

### నల్ల చట్టాలను ప్రజలంతా వ్యతిరేకిస్తున్నారు

### టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు పల్లా కొండలరావు




**టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్**

సంపద సృష్టించే శ్రామికులకే కలం కార్మికుల మద్దతు ఉంటుందని టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. బుధవారం బోనకల్ సెంటర్ లో జరిగిన సార్వత్రిక సమ్మెకు సంఘీభావం ప్రకటించారు. శ్రమతో సృష్టించిన సంపద కేవలం పది మంది చేతిలో బందీ అయిందనీ, ఆ పదిమందికి శ్రమ దోపిడీ చేసేందుకు మరింత ఊతం ఇచ్చేలా మోడీ ప్రభుత్వం తేవాలనుకుంటున్న నాలుగు లేబర్ కోడ్ లు ఉన్నాయన్నారు. జర్నలిస్టులకు కూడా ఈ చట్టాలు ప్రమాదకరమేనన్నారు. సమాజంలో అత్యధిక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతుంటే మోడీ మాత్రం కార్పొరేట్ లో సేవలో తరించడం దేశ భవిష్యత్తుకు, శ్రామికులకు అత్యంత ప్రమాదకరమన్నారు. సంఘీభావం తెలిపినవారిలో జిల్లా కోశాధికారి తేనె వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు బోయినపల్లి అంజయ్య, భూక్యా శ్రీనివాస్, కొణతాల నాగేశ్వరరావు, రేగళ్ళ శ్రీనివాస్ లు ఉన్నారు. సార్వత్రిక సమ్మెలో సిపిఎం, సిపిఐ, టీడీపీ, బీఆర్ఎస్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, వివిధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## కల్తీకల్లు ఘటనలో ఐదుగురు మృతి

మొదటి పేజీ తరువాయి)..

కొంతమంది కల్లు తాగారు. వారిలో కొంతమంది మరుసటి రోజు ఉదయం నుంచి తీవ్రమైన వాంతులు, విరేచనాలతో అస్వస్థతకు గురయ్యారు. దాంతో వారి కుటుంబ సభ్యులు హుటాహుటిన బాధితులను కూకట్‌పల్లిలోని ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి ప్రాథమిక చికిత్స అనంతరం నిమ్స్‌కు తరలించారు.

పోలీసుల అదుపులో నిర్వాహకులు : కల్తీ కల్లు కేసులో ఐదుగురు నిర్వాహకులను బాలానగర్ ఎక్సైజ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కల్లు కాంపౌండ్లు నిర్వహిస్తున్న నగేశ్‌గౌడ్, బి.శ్రీనివాస్‌గౌడ్, టి.శ్రీనివాస్‌గౌడ్, టి.కుమార్‌గౌడ్, లీగల రమేష్‌పై కేసు నమోదు చేసి విచారిస్తున్నారు. నిర్వాహకులకు సంబంధించిన ఐదు షాపులను ఎక్సైజ్ పోలీసులు సీజ్ చేశారు. మొత్తం 600 లీటర్ల కల్లును స్వాధీనం చేసుకున్నారు. కాగా, కూకట్‌పల్లి కల్లు కంపౌండ్‌లో నాలుగు రోజుల కిందట స్వరూప అనే మహిళ కల్లు తాగి అస్వస్థతకు గురై చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి 8వ తేదీన మతి చెందింది. అయితే ఈ విషయం తెలుసుకున్న కల్లు కాంపౌండ్ ఓనర్ గుట్టు చప్పుడు కాకుండా అంత్యక్రియలు నిర్వహించేందుకు ప్లాన్ చేశాడు.

## ఫామ్‌హౌస్‌కే వస్తా

మొదటి పేజీ తరువాయి)..

దుయ్యబట్టారు. దీనికి శిక్షించాల్సిన పరిస్థితి వస్తే ఉమ్మడి రాష్ట్ర పాలకులను ఒక్క కొరడా దెబ్బ కొట్టాల్సి వస్తే, పదేండ్లు పాలించిన కేసీఆర్ ను వంద కొరడా దెబ్బలు కొట్టాల్సి వస్తుందన్నారు. రాష్ట్రానికి రావాల్సిన నీటి హక్కుల కోసం తమ ప్రభుత్వం పోరాటం చేస్తుంటే తమనిజాయితీపై బురద చల్లే ప్రయత్నం బిఆర్ఎస్ నాయకులు చేస్తున్నారని సిఎం మండిపడ్డారు. బేసిన్లు లేవు, భేషజాలు లేవని గతంలో కెసిఆర్ చేసిన వ్యాఖ్యలను గుర్తుచేస్తూ ఆ విధంగా ఆయన ఎలా మాట్లాడుతారని సిఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. అంతర్జాతీయ జలవిధానం ప్రకారంగా ఒక బేసిన్‌లో అవసరాలు తీరిన తర్వాతనే మరొక బేసిన్‌లోకి నీటిని తీసుకువెళ్లాలని చెబుతోందన్నారు. పక్కరాష్ట్రం పక్షాన వకాల్తా పుచ్చుకోవడానికి కెసిఆర్ ఏమైనా వారికి పాలేరుగా మారారా ? అని సిఎం నిలదీశారు. గోదావరి నదిపై ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును ఆనాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి మొదలు పెట్టారని, దానికి దివంగత కేంద్ర మంత్రి వెంకటస్వామి కోరిక మేరకు ఆ ప్రాజెక్టుకు డాక్టర్ అంబేద్కర్ పేరు ప్రతిపాదించారని తెలిపారు. అయితే బిఆర్ఎస్ ప్రభుత్వం రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల్లో ఆయకట్టు తొలగించడంతో ఐదు లక్షల ఎకరాల ఆయకట్టు తగ్గిందని వివరించారు. గోదావరి జలాలలను ఏపీ తరలించుకుపోవడానికి బేసిన్లు, భేషజాలు లేవని చెప్పిన బిఆర్ఎస్ అధినేత కెసిఆర్, కృష్ణా బేసిన్ కు అనుకుని ఉన్న గోదావరి జలాలను రంగారెడ్డి, నల్లగొండ జిల్లాలకు నీరు తరలించకుండా ఎందుకు ఆయకట్టు తొలగించారో ఆయన దీనికి సమాధానం చెప్పాలని సిఎం డిమాండ్ చేశారు. ఎపి వాళ్ల మెప్పు కోసం తెలంగాణ హక్కులను తాకట్టు పెట్టారని సిఎం ఆరోపించారు. ఆనాడు వాళ్లు చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి ఈరోజు రోడ్డెక్కి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతారా అని మండిపడ్డారు. ఆనాడు కాంగ్రెస్ హయాంలో 54 లక్షల ఎకరాలకు నీళ్లిస్తే ఒక ఎకరాకు అయిన ఖర్చు రూ.93 వేలు కాగా, బిఆర్ఎస్ ప్రభుత్వంలో 15 లక్షల ఎకరాలకు నీళ్లిస్తే ఒక ఎకరాకు నీళ్లివ్వడానికి వాళ్లు చేసిన ఖర్చు రూ.11లక్షలు అని సిఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు.

### వారిది వితండవాదం

కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనలోనే రాష్ట్రం సర్వం నాశనమైంది అన్నట్లు, మళ్లీ వాళ్లు అధికారంలోకి వస్తేనే బాగుపడుతుం దన్నట్టు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఒక వితండవాదన తీసుకొస్తున్నారని సిఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. సాగునీటి ప్రాజెక్టులపై చట్టసభల్లో చర్చిద్దామని సూచన చేస్తే సమాధానం లేదన్నారు. కానీ సడన్ గా ఆయనగారు(కెటిఆర్) వచ్చి ఏదేదో మాట్లాడారు, అలాంటి మాటలకు తాను ఎలా సమాధానం చెబుతానో అందరికీ తెలుసు కానీ, వారిలా ఆ స్థాయికి నేను దిగజారలేను అని సిఎం అన్నారు.



### హైదరాబాద్ అవసరాలను చర్చించలేదు

రాజధాని హైదరాబాద్ నగరంలో 20 శాతం ఆంధ్రా ప్రజలు ఉన్నారని, ఆ కోణంలోనైనా కెసిఆర్ హైదరాబాద్ నీటి అవసరాలను చర్చించకపోవడం విచారకరమని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. శాశ్వతంగా కృష్ణా పరివాహక ప్రాంత రైతులకు మరణశాసనం రాసే అధికారం కేసీఆర్ కు ఎవరూ ఇవ్వలేదన్నారు. జూరాల నుంచి పాలమూరు రంగారెడ్డికి నీటిని తరలించుకుంటే ఏపీకి అవకాశం ఉండేది కాదన్నారు. తెలంగాణలోకి ప్రవేశించిన వెంటనే కృష్ణా నీటిని ఒడిసిపట్టుకుని ఉంటే రాయలసీమకు నీరు తరలించుకు వెళ్ళే అవకాశం ఉండేది కాదన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 2011 సంవత్సరంలో పాలమూరు రంగారెడ్డి జిల్లాల్లో సాగునీరు, తాగునీరు సమస్య ఉందన్నప్పుడు అప్పటి సిఎం కిరణ్ కుమార్ రెడ్డి సర్వేకు ఆదేశించారని తెలిపారు. జూరాల నుంచి శ్రీశైలం ప్రాజెక్టుకు నీటిని తరలించడాన్ని తాను వ్యతిరేకిస్తున్నానన్నారు. తెలంగాణ సరిహద్దుల్లోని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోకి వచ్చిన కృష్ణా నీటిని ఒడిసి పట్టుకోకుండా ఆ నీళ్లు ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల్లోకి వెళ్లడంతో అక్కడి ప్రాజెక్టుల నిర్మాణాలకు సహకరించింది బిఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని సిఎం ప్రశ్నించారు. ఆనాడు అసెంబ్లీలో కాంగ్రెస్ ఎమ్మెల్యే చిన్నారెడ్డి సూచించిన ప్రకారం జూరాల నుంచి తెలంగాణకు నీళ్లు తెచ్చుకుని ఉంటే ఈనాడు ఇలాంటి పరిస్థితులు ఎదురయ్యేవి కాదన్నారు. తెలంగాణ ప్రజలకు కెసిఆర్ హయాంలో మరణశాసనం రాశారని, విద్యుత్ పరంగా జల విద్యుత్ ఉత్పత్తికి తీవ్రనష్టం వాటిల్లడానికి కూడా కారకులు వారేనని సిఎం ఆరోపించారు.

### తెలంగాణ వాటాలు తేలాలి

మిగులు వరద జలాలను తీసుకెళ్తే అభ్యంతరం ఏమిటని ఎపి సిఎం అంటున్నారు కానీ, వరద జలాల్లో, ఎపి, తెలంగాణ వాటాల లెక్కలు తేల్చాల్సిన అవసరం లేదా అని సిఎం ప్రశ్నించారు. నికర జలాలు, మిగులు జలాలు, వరద జలాల మీద ఏపి, తెలంగాణ రాష్ట్రాలకు ఉన్న హక్కుల మీద మాట్లాడుకుందామని చంద్రబాబు నాయుడుకు సూచించారు. తెలంగాణ ప్రజల తరపున నిలబడే బాధ్యత మాది, మా మంత్రి వర్గానిది అని పునరుద్ఘాటించారు.

### కుల పెద్దల సమక్షంలో మీ సమస్య

మీ కుటుంబంలో సమస్య ఉంటే కుల పెద్దల సమక్షంలో పంచాయితీని తేల్చుకోండి అంతే కానీ, ఈ వీధి బాగోతాలు ఎందుకు ? ఇది మంచి పద్ధతి కాదు అని సిఎం హితవు పలికారు. ఈ సందర్భంగా నేపాల్ రాజకుటుంబంలో కాల్పులఘటనను ముఖ్యమంత్రి ప్రస్తావించారు.

## ఒక్క సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానం..

### నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడతాయి

### ఏసీపీ నరేష్ రెడ్డి

**టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి**

బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలోని రంగారెడ్డి నగర్ హనుమాన్ దేవాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన 8 సీసీకెమెరాలను బుధవారం బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి, సీఐ నర్సింహా రాజు తోకలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏసీపీ మాట్లాడుతూ ప్రజల రక్షణ, భద్రత కోసం పోలీసుశాఖ తీసుకుంటున్న వివిధ రకాల చర్యలపై అవగాహన కల్పిస్తుండటం వల్లనే అన్నివర్గాల ప్రజలు ముందుకువచ్చి స్వచ్ఛందంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుంటున్నారన్నారు. సీసీకెమెరాల ఏర్పాటుకు సహకరించిన పలువురిని ఈ సందర్భంగా ఏసీపీ అభినందించారు. అనంతరం బాలానగర్ సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ శాంతి భద్రతల పర్యవేక్షణకు, నేరాలను అదుపు చేసేందుకు సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు, వ్యాపారస్తులు, ప్రజాప్రతినిధులు స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. సీసీ కెమెరాల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని, ఏ చిన్న సంఘటన జరిగినా వెంటనే తెలుసు కోవచ్చన్నారు. బోనాల పండుగ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బాలానగర్ పోలీసులు ముందస్తు చర్యలు చేపడుతున్నమన్నారు. ఆలయ కమిటీ సభ్యులకు, స్థానికులకు, భక్తులకు, నిర్వాహకులకు పలు కీలక సూచనలు చేశారు, ఇందులో భాగంగా స్థానికులు పోలీసులకు మద్దతుగా ఉంటూ రాబోయే బోనాల పండుగను శాంతియుత



వాతావరణంలో జరిగే విధంగా చూడాలని, శాంతి భద్రతలను పరిరక్షించడానికి బాలానగర్ ఖ్యాతిని కాపాడేందుకు ఉత్సవ కమిటీ సభ్యుల, నిర్వాహకులు అవిశ్రాంత కృషిని కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు సరితా రెడ్డి, సరళ, వినోద్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మాణాలు పూర్తి చేసుకోవాలి

### యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం నాతాళ్లగూడెం గ్రామంలో నిర్మించబడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుతో కలెక్టర్ మాట్లాడారు. వేగంగా తమ ఇంటి నిర్మాణాలు పూరిచేసుకోవాలనీ కోరారు. మొదటి దగా పూర్తి అయిన నిర్మాణాలకు ప్రతి సోమవారం లబ్ధిదారుల అకౌంట్ లలో డబ్బులు జమ అవుతున్నాయన్నారు. ప్రతి మండలంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం కమిటీలు వేశామని మేస్త్రీలు ఎక్కువగా డబ్బులు తీసుకోకుండా కమిటీలు ఒక రేటును నిర్ణయించిందన్నారు. ఇసుక, సిమెంట్, స్టీల్, ఇటుక కూడా తక్కువ రేట్ల కి ఇవ్వాలని సంబంధిత యజమానులకు చెప్పడం జరిగిందన్నారు. అన్ని సదుపాయాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుంటూ ఇంటి నిర్మాణపు పనులు త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత లేకుండా లబ్ధిదారులకు సరఫరా అయ్యే విధంగా చూడాలని సంబంధిత అధికారులను కోరారు. మేస్త్రీ తో మాట్లాడి నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ఇళ్ల నిర్మాణం వేగంగా పూర్తి చేయాలన్నారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.

## 34 ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు ఎన్ఎంసీ గ్రీన్ సిగల్

### 4,090 ఎంబీబీఎస్ సీట్లు యధాతథం

### రాష్ట్ర వైద్యారోగ్యశాఖకు ప్రశంసలు

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద**

రాష్ట్రంలోని 34 ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) గ్రీన్ సిగల్ ఇచ్చింది. దీంతో రాష్ట్రంలో 4,090 ఎంబీబీఎస్ సీట్లు ఈ ఏడాది కూడా కొన సాగనున్నాయి. మెడికల్ కాలేజీల తనిఖీ సందర్భంగా బోధనా సిబ్బంది కొరతను గుర్తించిన ఎన్ఎంసీ ఫ్యాకల్టీ కొరతను అధిగమించేందుకు రాష్ట్ర వైద్యారోగ్యశాఖ తీసుకుంటున్న చర్యలను ప్రశంసించింది. ఇటీవల ఫ్యాకల్టీ కొరతను అధిగమించేందుకు ప్రభుత్వం టీచింగ్ ఫ్యాకల్టీకి పెద్ద సంఖ్యలో పదోన్నతులు కల్పించింది. 44 మంది సీనియర్ ప్రొఫెసర్లకు, అడిషనల్ మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్లుగా ప్రమోషన్లు ఇస్తూ వారందరికీ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రిన్సిపాల్స్‌గా, టీచింగ్ హాస్పిటళ్లకు సూపరింటెండెంట్లుగా నియమించింది. అసోసియేట్ ప్రొఫెసర్లుగా పనిచేస్తున్న 278 మందికి ప్రొఫెసర్లుగా పదోన్నతులు కల్పించింది. ఈ ప్రమోషన్లతో అన్ని కాలేజీల్లో ప్రొఫెసర్ల కొరత, డిపార్ట్‌మెంట్ హెచ్‌వోడీల సమస్య తీరనున్నది. అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా పనిచేస్తున్న సుమారు 231 మందికి అసోసియేట్ ప్రొఫెసర్లుగా ప్రమోషన్లు ఇచ్చేందుకు ఇప్పటికే చర్యలు ప్రారంభించింది. అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్, అడిషనల్ డీఎంఈ వంటి పోస్టులను నేరుగా రిక్రూట్ చేసుకునే అవకాశం లేకపోవడంతో ప్రమోషన్ల ద్వారా ఈ పోస్టులను భర్తీ చేస్తున్న సంగతి తెలిసిందే. 607 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను నేరుగా భర్తీ



చేసేందుకు మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఇటీవలే నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇవిగాక సుమారు మరో 714 పోస్టుల భర్తీకి ఆర్థిక శాఖ ఆమోదం తెలిపింది. ఈ అంశాలన్నీ మెడికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ అధికారులు ఎన్ఎంసీకి వివరించారు. దీనికి ఎన్ఎంసీ సంతృప్తి వ్యక్తం చేసింది. కొన్ని టీచింగ్ హాస్పిటళ్లలో బెడ్ల సంఖ్య తక్కువగా ఉందని ఎన్ఎంసీ గుర్తించగా, 21 టీచింగ్ హాస్పిటల్స్‌లో కలిపి సుమారు 6 వేలకుపైగా బెడ్లను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్టు అధికారులు తెలిపారు. ప్రతి కాలేజీ పర్యవేక్షణకు మెడికల్ కాలేజీ మానిటరింగ్ కమిటీ(ఎంసీఎంసీ)లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కమిటీలు అన్ని కాలేజీల్లో పర్యటించి, కాలేజీల అభివద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నాయి. రాష్ట్రంలో 2022 నుంచి 2024 మధ్యలో ఒకేసారి 25 కాలేజీలు ఏర్పాటైన తీరును అధికారులు ఎన్ఎంసీకి వివరించారు. అన్ని కాలేజీలు, వాటి అనుబంధ టీచింగ్ హాస్పిటళ్లకు భవనాలను నిర్మిస్తున్న విషయాన్ని తెలియజేశారు. భవన నిర్మాణ పనుల పురోగతిని ఎన్ఎంసీ పరిశీలించింది. అన్ని పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసుకుని.. విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించింది. 4 నెలల్లో పూర్తిస్థాయిలో అన్ని సమస్యలను పరిష్కరించుకోవాలని ఎన్ఎంసీ సూచించింది. ఈ మేరకు అన్ని కాలేజీలకూ పర్మిషన్లను యథావిధిగా కొనసాగిస్తున్నట్టు స్పష్టం చేసింది.

### త్వరలో నీట్ రాష్ట్ర ర్యాంకులు

ఎన్ఎంసీ గ్రీన్ సిగల్ నేపథ్యంలో ఎంబీబీఎస్ కౌన్సిలింగ్ ప్రక్రియను ప్రారంభించేందుకు కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ సిద్ధమవుతోందని అధికారులు తెలిపారు. దీనికి సంబంధించి త్వరలోనే నీట్ స్టేట్ ర్యాంకులను విడుదల చేయనున్నారు. ఆ తర్వాత, మెడికల్ కౌన్సిలింగ్ కమిటీ షెడ్యూల్ ప్రకారం కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభించనున్నారు.

## ప్రజాభవన్ సాక్షిగా రేవంత్ తప్పుడు ప్రచారం

మొదటి పేజీ తరువాయి)..

పట్టిన నాటి కాంగ్రెసమంత్రులను కొరడా దెబ్బలు కొట్టాలన్నారు. ఇప్పుడు బనకచర్ల ద్వారా ఏపీకి గోదావరి, కృష్ణానీళ్లను దారాదత్తం చేసేందుకు కుట్రచేస్తున్న నిన్ను కూడా కొరడా దెబ్బలు కొట్టాలని రేవంత్‌ని ఉద్దేశించి అన్నారు. 'అసెంబ్లీకి నిపుణులను పిలవడం కాదు, నీ జూబ్లీహిల్స్ ప్యాలెసకు పిలుచుకొని మాట్లాడి తర్వాత సుద్దులు చెప్పాలి' అని రేవంత్‌కి సూచించారు. రైతు ప్రయోజనాలకంటే రేవంత్‌కు రాజకీయ ప్రయోజనాలే ఎక్కువయ్యాయని, తెలంగాణ ప్రయోజనాల కంటే ఆంధ్రాకు నీళ్లు తరలించడంపైనే దృష్టి ఎక్కువని విమర్శించారు. కృష్ణా జలాల్లో 299:512 వాటాకు రాష్ట్రం ఏర్పడకముందే ఒప్పుకొని మరణశాసనం రాసిందే కాంగ్రెస్ అని, మీ పార్టీ ఆనాడు చేసిన తప్పువల్లే తెలంగాణ ఇప్పటికీ శిక్ష అనుభవిస్తోందన్నారు.

శాసనసభ, మండలిలో ప్రివిలేజ్ మోషన్ ఇస్తాం.. : 'ఇరిగేషన్‌పై చర్చకు రా అంటూ రంకెలు వేసే రేవంత్‌రెడ్డి.. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ఎందుకు పిలువలేదు. నీ సవాల్‌లో నిజాయితీ ఉంటే ప్రజా భవన్‌కు ఎందుకు ఆహ్వానించలేదు' అని హరీశ్ ప్రశ్నించారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999